జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 25 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 109 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

**విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ**

పుణె,జూన్24(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం

మిగతా1 2లో..

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

**రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఈసీ లేఖ**

న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న

మిగతా 2లో..



## ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య
# ముగిసిన యుద్ధం

- కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం
- కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూయార్క్,జూన్(ప్రజాజ్యోతి): ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్

మిగతా 12 లో..

## కోటి 49 లక్షల ఎకరాలకు
# రైతు భరోసా
## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

- రైతును రాజు చేయడమే మా లక్ష్యం
- వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం
- 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ
- కేసీఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే
- బనకచర్లకు తలూపిందే కేసీఆర్.. దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి
- రైతునేస్తం సభలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం



హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా

మిగతా 2 లో..

## కేసీఆర్ కనుసన్నల్లోనే
# ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంగ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణ



హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో

మిగతా 12 లో..

## పదేళ్లపాటు కాంగ్రెస్‌దే
# అధికారం

- 18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్
- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే
- నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది
- పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్



హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని

మిగతా 2 లో..

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## పాస్‌పోర్టు సేవల్లో అరుదైన గుర్తింపు

**రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు అవార్డు**
**ఉత్తమ సేవలకు గాను పోలీసులకు ప్రశంసలు**

న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం-2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024-25 మధ్య

మిగతా 12 లో..

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని
# మహంకాళి బోనాలు

- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,జూన్(ప్రజాజ్యోతి): చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు

మిగతా 12 లో..



## క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

**తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు**

న్యూఢిల్లీ,జూన్24(ప్రజాజ్యోతి): క్యాట్‌లో ఐఎఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.



## గాంధీభవన్‌లో వాడీవేడిగా
# పిఎసి సమావేశం

**లోక్ల బాడీ ఎన్నికలపై ప్రధానంగా చర్చ**

హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): గాంధీ భవన్ లో మంగళవారం పీఏసీ మీటింగ్ వాడీవేడిగా జరిగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కతో పాటు మంత్రులు, పీసీసీ కార్యవర్గం పాల్గొన్న ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బూత్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టతకు పని చేయాలని.. అందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలనీ పీసీసీ కి సూచన

మిగతా 12 లో..



## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

**ఏపీ సీఎం తీరు నమ్మదగినదిగా లేదు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,జూన్24(ప్రజాజ్యోతి): గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు.

మిగతా 12 లో..

# సంపాదకీయం

## హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

మొదటిపేజీ తరువాయి..

బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు



అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

మొదటిపేజీ తరువాయి..

సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే ప్రక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే ప్రక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా



చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయోగించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ ప్రక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు.

# కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే



ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం.

శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/782/2025 తేది: 13-06-2025
గెజిట్ నెం.69/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం - 6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలములోని వంగూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.11 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -82 (MJR-7/MIR-3) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ.0.11 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -82 (MJR-7/MIR-3) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: వంగూర్ మండలం:వంగూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc. | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 194 | లావుణి పట్టా | మెట్ట | 0.11 | యస్.విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి (0.06) యస్.పవన్‌కుమార్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి (0.05) అర్కపల్లి సత్యనారాయణ తండ్రి హన్మయ్య బొల్లె పద్మ భర్త రాజు అరెకంటి లక్ష్మమ్మ భర్త ఈశ్వరయ్య ఎ.జంగమ్మ భర్త గోకారి సంపతి మల్లారెడ్డి తండ్రి చిన్న పుల్లారెడ్డి ఎత్తపు కిష్టయ్య తండ్రి రామయ్య సంపతి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి అర్కపల్లి బాలస్వామి తండ్రి ఇద్దయ్య మరియు ఇతరులు | 205 | 194 | 140 | 202 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 0.11 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.284/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/776/2025 తేది: 13-06-2025
గెజిట్ నెం.75/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం - 6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని ఎటిదార్‌పల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.08 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MINOR ML10) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ.2.08 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MINOR ML10) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:ఎటిదార్‌పల్లి మండలం:తాడూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc. | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 149 | పట్టా | మెట్ట | 0.09 | కొకుంట్ల శంకర్ గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.05) కొకుంట్ల యాదయ్య గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.04) కొత్త జయమ్మ భర్త కృష్ణారెడ్డి జి.జగదీశ్వర్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి జి.రాజేశ్వర్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి కె.కృష్ణారెడ్డి తండ్రి రాంరెడ్డి కె.శ్రీలత భర్త తిరుపతి రెడ్డి | 135 | [illegible] | 134 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 134 | పట్టా | మెట్ట | 0.24 | కొకుంట్ల కృష్ణయ్య గౌడు తండ్రి రాములు గౌడు (0.24) కె.నాగేశ్వరమ్మ భర్త కృష్ణయ్య కె.జయశ్రీ భర్త బాల స్వామి గౌడు కె.అరుణమ్మ భర్త శ్రీనివాసులు గౌడు కె.విజయలక్ష్మి కృష్ణయ్య గౌడు కె.కృష్ణమ్మ భర్త తిరుపతయ్య గౌడు కె.నారమ్మ భర్త ఆంజనేయులు గౌడు కె.సురేష్ గౌడు తండ్రి బాలయ్య గౌడు కె.తిరుపతయ్య గౌడు తండ్రి బాలయ్య గౌడు కె.నందిని భర్త యాదయ్య గౌడు కె.కాంతమ్మ భర్త శంకర్‌గౌడు | 135 | [illegible] | 133 | 135 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 135 | పట్టా | మెట్ట | 0.17 | కొకుంట్ల శంకర్ గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.09) కొకుంట్ల యాదయ్య గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.08) కె.రాంచంద్రయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు కె.వెంకటయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు కె.తిరుపతయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు | 137 | 149 | 136 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 133 | పట్టా | మెట్ట | 0.01 | సింగిరెడ్డి నాగాశ్విన్ తండ్రి జయరాంరెడ్డి గున్న విజయలక్ష్మి భర్త లోహిత్‌రెడ్డి గున్న యుగంధర్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి పి. మోహన్‌రెడ్డి తండ్రి పరందాములు పి.నర్సింహ్మ గౌడు తండ్రి పరందాములు గున్న నరేందర్‌రెడ్డి తండ్రి వాసుదేవారెడ్డి | 136 | 134 | [illegible] | 135 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 136 | పట్టా | మెట్ట | 0.22 | గున్న యుగంధర్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.22) కె.రమేష్ గౌడు తండ్రి కృష్ణయ్య జి.విజయలక్ష్మి భర్త లోహిత్‌రెడ్డి జి.అరుణ భర్త యుగంధర్‌రెడ్డి | 137 | 133 | [illegible] | 135 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 137 | పట్టా | మెట్ట | 0.14 | మదగాని వెంకటేష్ గౌడు తండ్రి రాములు (0.07) మదగాని శ్రీనివాసులు గౌడు తండ్రి నర్సింహ్మ గౌడు (0.07) పి.శివశంకర్ తండ్రి స్వామి యం.సీతారాం తండ్రి పుల్లయ్య యం.శ్రీనివాసులు గౌడు తండ్రి నరసింహ్మగౌడు యం.ఈశ్వరమ్మ భర్త రాములు గౌడు యం.మహేష్ గౌడు తండ్రి రాములు యం.సంతోష్ గౌడు తండ్రి రాములు గౌడు యం.కృష్ణయ్య గౌడు తండ్రి రాములు గౌడు | [illegible] | 136 | [illegible] | 135 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 2.08 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.289/LA/PP/Advt/Pub/2025-26

# మత్తు మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి






**యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులతో మానవ హారంలో జిల్లా ఎస్పీ డా.జిజానకి షర్మిల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో మత్తు మాదకద్రవ్యాల నిర్మూలనలో మత్తు పదార్థాలు లేని జిల్లాగా ఉండాలంటే యువతతో పాటు విద్యార్థులు ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యాంటీ -డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బాసర ట్రిపుల్ ఐటీ లో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై 300 మంది విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో సేనోటు డ్రగ్స్ అనే నినాదాలు చేయించారు. అనంతరం జిల్లా ఎస్పీ క్యాంపస్ ఆవరణలో కాసేపు పర్యటించి విద్యార్థుల బాగోగులు తెలుసు కొని,విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. క్యాంపస్ ఆవరణలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, వైస్ ఛాన్సులర్ గోవర్ధన్, ప్రొఫెసర్స్ విద్యార్థులతో కలిసి మొక్కల్ని నాటారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ, "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాదనిశ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే జీవితం అంధకారమయమవుతుంది అన్నారు ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, భవిష్యత్తుతోపాటు మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుందని వివరించి ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనదని ఒకసారి ఈ కేసులో చిక్కు కుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది కాబట్టి, విద్యార్థులు యువత చైతన్యవంతులై, మీ స్నేహితులను సైతం ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు. నిర్మల్ జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్రజల చైతన్యం, విద్యార్థుల సహకారంతోనే గంజాయి పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఎస్పీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, వైస్ ఛాన్సులర్ గోవర్ధన్,ముథోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, డిఎస్బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, బాసర ఎస్ఐ శ్రీనివాస్, ముథోల్ ఎస్ఐ పెర్సిస్,ఇతర పోలీసు సిబ్బంది, కాలేజ్ ప్రొఫెసర్లు డా విఠల్, నాగరాజు రాకేష్ రెడ్డి,విజయ్ కుమార్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలి

- వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24, (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖల సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్ లక్ష్యం సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంబూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు భరోసా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ భీమరెడ్డి - ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్**



**లక్ష్మణ చాంద, జూన్ 24 ( ప్రజాజ్యోతి) :** రైతులకు రైతు భరోసా నిధులను అందించడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ భీమారెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున స్థానిక రైతు వేదికలో రైతు భరోసా లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబురాలను జరుపుకున్నారు. వారు మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి చివరి గుంట భూమి వరకు రైతులకు పంట పనులు ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులను జమ చేసి అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న రోజులలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాం రెడ్డి, డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ జెడ్పీటిసి ఓస రాజేశ్వర్, పీసీసీ సభ్యులు సాద సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ కోంద్ర నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సమ్మెట రవి, ఠాకూర్ కిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సుంకర సురేష్ కాంగ్రెస్ నాయకులు సుంకరి గంగయ్య, ముద్ర బోయిన వినేష్, సిరిపురం నాగేష్, బిట్లింగు రజనీ కాంత్, అట్ల రాంరెడ్డి, కల్లెడ భూమన్న, బిరుకుల నర్సయ్య, గురాల లింగారెడ్డి, సిర్ర లింగన్న, మండల మైనారిటీ నాయకులు అజ్గర్, కలీం ఆయా గ్రామాల రైతులు యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**దళిత సంఘాల డిమాండ్**



**వాంకిడి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అదే విధంగా ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం గ్రామంలో ఆదివారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ సంఘం,సిద్దార్థ యువజన సంఘాలు తీవ్రంగా ఖండించారు.మంగళవారం మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.దుండగులను పట్టుకొని వెంటనే కఠినంగా శిక్షించాలని ,ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం వల్ల దళితుల మనోభావాలను దెబ్బ తీయడానికి అగ్రవర్ణాల వాళ్ళు ప్రయత్నిస్తున్నారని,వారి ఆగడాలను సాగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రజలు ఆదర్శంగా తీసుకోవాల్సిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై కొంతమంది అజ్ఞానులు తెలియక దాడులకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ముందే గుర్తించి పోలీస్ శాఖ వారు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, మాజీ మార్కెట్ కమటి డైరెక్టర్ రోషన్ ఉప్రే,సిద్దార్థ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్,రాకేష్ ,జాడే మారుతి, శివాజీ, దుర్గం మోను,నూతన్ ప్రసాద్,దుర్గం స్వాగత్ ,తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఎన్నికల కార్యచరణ ఖరారు

**- జిల్లా సహకార అధికారి ఎన్నికల అధికారి బి. మోహన్**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 24 ప్రజాజ్యోతి :** సహకార సంఘాల ఎన్నికల కార్యచరణ ఖరారు చేయడం జరిగిందని జిల్లా సహకార అధికారి, ఎన్నికల అధికారి బి. మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ఆసిఫాబాద్ లోని ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి రెబ్బెన తిర్యాణి స్థానాలకు రహస్య బ్యాలెట్ పద్ధతిన జూలై 9వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నిక లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28, 30, జూలై 1 తేదీలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయవచ్చని, జూలై 2వ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు పరిశీలించి 3 గంటల తర్వాత నామినేషన్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జూలై 3వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చని, అదే రోజు సాయంత్రం 3 గంటల తరువాత తుది నామినేషన్ల జాబితా, 5 గంటల తరువాత ఎన్నికల చిహ్నాములు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 9వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగు ఎన్నికల అనంతరం ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

## రైతుల పంట పెట్టుబడికి వెన్నుదన్నుగా రైతు భరోసా నిధులు

**- వీడియో ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రుల సంబరాలను ప్రజలకు వీక్షింపజేసిన - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి) :** మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పనుల కోసం అవసరమైన పెట్టుబడి సహాయం అంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 1లక్ష 85 వేల 116 మంది రైతుల ఖాతాల్లో 260కోట్ల 80 లక్షల నిధులు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవ సాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## విద్య పైనే దృష్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**ఖానాపూర్ జూన్ 24(ప్రజాజ్యోతి) :** విద్యపై దృష్టి సారించి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు ఆటలపై దృష్టి పెట్టాలని ఖానాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. రాహుల్ అన్నారు. మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారంసాయంత్రం పోలీసులు నిర్వహించిన యాంటీ డ్రగ్ సమా వేశంలో మాట్లాడుతూ మత్తు పదార్థాలవల్ల శరీరము క్రమక్రమంగా నీరసించి మరణం అంచుల వరకు వెళతాడని అన్నారు. అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్ పోలీస్ ట్రైనర్ ఏ.రాజశేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, లక్ష్మణరావు, రవి, కిషన్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య, సుధీర్ కుమార్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన దస్తురాబాద్ మండల కార్యదర్శి శివ కృష్ణ



**ఖానాపూర్ జూన్ 24 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని గోడిసీర్యాల్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శివకృష్ణ మంగళవారం ఏసీబీకి చిక్కారు ఏసీబీ డిఎస్పి మధు చెప్పిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన గోస్కుల రాజేశం అనే వ్యక్తి వాటర్ ప్లాట్ పర్మిషన్ కోసం సెక్రెటరీ సంప్రదించగా లంచం ఇమ్మరడంతో తమను ఆశ్రయించాడని 12 వేల రూపాయలు శివ కృష్ణ తీసుకుంటుండగా రెడ్ హాండ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఖానాపూర్‌లో రైతు భరోసా సంబరాలు




**ఖానాపూర్ జూన్ 24(ప్రజాజ్యోతి) :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రైతు భరోసా పథకాన్ని పూర్తిస్థాయిలో రైతు ఖాతాల్లో జమ చేయడం పట్ల ఖానాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ,జిల్లా ఇన్చార్జి మంత్రి చిత్రపటాలతో పాటు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటం గల ప్లెక్సీ కి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రైతులకు రైతు భరోసా పథకాన్ని పూర్తిస్థాయిలో అందించామని రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి స్థానిక శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజుల సత్యం కావాలి సంతోష్ జిల్లా పరిషత్ మాజీ కోషన్స్ సభ్యులు యూసుఫ్ ఖాన్ పిఎసిఎస్ చైర్మన్లు శ్రీనివాసరెడ్డి అమంద శ్రీనివాస్ ఆకుల వెంకయ్య గౌడ్ గుడాల రాజన్న మధిర సత్యనారాయణ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సాదిక్ పాషా మనసంకుల రాజేందర్ జహీర్ ఖాన్ అమానుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**నార్నూర్ జూన్ 24(ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా చదువు బోధించాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల ఉచితంగా అందిస్తుందన్నారు పుస్తకాలు కాపీలు బట్టలు మెడికల్ క్యాంపు ప్రైవేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంది అన్నారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విద్యార్థులతో ప్రేమగా మాట్లాడాలన్నారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పవర్ అనిత తదితరున్నారు.

## ఆరు గ్యారంటీ హామీలను మరచిన సీఎం రేవంత్ రెడ్డి




**నార్నూర్ జూన్ 24(ప్రజా జ్యోతి) :** జఅసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని నార్నూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్ మంగళ వారం విలేకరుల సమావేశం తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు రెండో జాబితాను వారం రోజుల్లోనే అర్హులకు ఇవ్వాలి ఒక నెల పెన్షన్ తీసుకోకుంటే వచ్చే నెల నుంచి నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని మండిపడ్డారు నిరోద్యుగులకు నిరోద్యగ భృతి మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ గా టి సుందర్ సింగ్

**ఖానాపూర్ జూన్ 24 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ పురపాలక సంఘం కమిషనర్ గా టి సుందర్ సింగ్ ప్రమోషన్ పై కమిషనర్ గా ఖానాపూర్ కు పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిసింది.

## గీతా ఆశ్రమాన్ని సందర్శించిన అంబికేష చైతన్య మహారాజ్



**లక్ష్మణ చాంద, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ముని పెల్లి గ్రామంలో మంగళవారం రోజున గీతా ఆశ్రమాన్ని అంబికేష చైతన్య మహారాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులకు ఉపదేశం చేశారు. ఆయన మాట్లాడుతు భగవద్గీత ముక్తికి మార్గమన్నారు. మతాలకు అతీతంగా చదవవలసిన గ్రంథం భగవద్గీత అన్నారు. భగవద్గీత మతం కాదని మంచి జీవన విధానాన్ని బోదించే పవిత్ర గ్రంథం అని తెలిపారు. మారుమూల గ్రామంలో గీతాశ్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందించతగినదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వామిజీ అర్జున్ రెడ్డి,నాయకులు కమల్ కోట వెంకట్ రెడ్డి,మాతాజి బోజవ్వ తదితరులు ఉన్నారు.

### వాహనదారులు డ్రగ్స్
## వాడితే కఠిన చర్యలు తప్పవు ట్రాఫిక్ ఎస్సై

- హెల్మెంట్ లేకపోతే జరిమానా వాహనాలు సిజ్
- యూవత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 24:** గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా వాహన తనికి నిర్వహించి వాహనదారుల చేత ఈ కార్యక్రమం నిర్వహించారు,ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో జీవితం, ఆరోగ్యం,ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్‌కు దూరంగ ఉండాలి పొగకు, కైని,గుట్కా వంటి పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకో వడం వల్ల భవిష్యత్ సర్వనాశనమవుతుం దన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని అని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,సుధాకర్ శివకుమార్, యూగేందర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కిరణ్
- తన మార్కెట్‌ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** ఇరాన్ దేశంపైఅమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు అధ్యక్షత వహించగా, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్,టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో,పిఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు శారద,పిడియస్ యు జిల్లా కార్యదర్శి అజయ్ పివైఎల్ జిల్లా నాయకులు మల్లేష్ లు మాట్లాడుతూ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్, దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు. దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు బుడ్డ కిష్టప్ప,మైమూద్, ఆనంద్, అయ్యప్ప, నాగన్న, రాజు, పాండు, మల్లేష్, కోరి రాము, గట్టపోల్లరాజు , నరసమ్మ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణారావు




**గద్వాల జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు.వన మహోత్సవం కార్యక్రమం,ఇందిరమ్మ ఇండ్లు,ఎరువుల లభ్యత,ఆయిల్ పామ్ పంట విస్తరణ,సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు,భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ,2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు.పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్,బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని,మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు.ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని,నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్ష పెట్టాలని అన్నారు.జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు.ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాలు,ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆగస్టు15 నాటికి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.డెంగ్యూ, మల్లేరియా,చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పన,పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.ఆన్ లైన్ ద్వారా వీ.సి.లో పాల్గోన్న అటవీ,పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ,ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు.గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు.జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,5,585 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని,4,588 దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి 111 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు.ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు.పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని,ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ గృహాల కింద జిల్లాలో 7 వేలకు గాను 6,488 దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని,ఇందులో 1850 మందికి మంజూరు ఉత్తర్వులు అందించడం జరిగిందని అన్నారు.153 బేస్మెంట్ లెవెల్, 07 రూఫ్ లెవెల్,01 స్లాబ్ లెవెల్ పనులకు డబ్బులు చెల్లించినట్లు తెలియజేశారు. మిగతా పనులన్నీ పురోగతిలో ఉన్నట్లు ఆయన సీఎస్ కు తెలియజేశారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డీవో అలివేలు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పిడి కాశీనాథ్,ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వేజ్ అహ్మద్,హార్టికల్చర్ అధికారి అక్బర్ బాషా,జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులు కష్టంతో
## కాకుండా ఇష్టంతో చదవాలి

- ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి








**నాగర్ కర్నూల్ : జూన్ 24 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శికరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు స్కూలు బ్యాగులను అందజేసి ఈ కార్యక్రమం ద్వారా విద్యకు ప్రోత్సాహం కలిగించాలనే లక్ష్యంతో భవిష్యత్తు పౌరులైన విద్యార్థులకి చేయూతనిచ్చారు.

## జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ




**(ప్రజా జ్యోతి ) వంగూర్ జూన్ 24** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను కల్వకుర్తి పట్టణంలో ఆగస్టు 1. 2 వ తేదీల్లో జరుగ నున్నాయని వాటిని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవన్ మంగళవారం ఉదయం జిల్లా మహాసభల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన సిపిఐ జిల్లా విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్యపు ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అద్భుతాలను సృష్టిస్తామని ప్రతి ఒక్కరికి 15 లక్షల చొప్పున ఉచితంగా ఇస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇల్లు లేని ప్రతి వాడికి ఇంటిని కట్టిస్తానని పెట్రోల్ డీజిల్ ధరలు 35. 40 రూపాయలకే అందిస్తానని స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెస్తానని దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలిస్తామని సబ్కా సబ్కా వికాస్ అంటూ కులం మాధవ్ మతోన్మాదాన్ని అరికట్టామని అనేక వాగ్దానాలు చేయడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు ఒకటి నెరవేర్చక పోగా వాటికి వ్యతిరేకంగా పనిచేస్తూ దేశంలో కులం మతం ప్రాంతం పేద ధనిక అనేటువంటి అంతరాలను సృష్టించి ప్రజల జీవితాలతో మోడీ ప్రభుత్వం చలగాట మాడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించినప్పుడు ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు పరిచే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎలాంటి టెక్నికల్ సాకుల పేరుతో జాప్యం చేయకుండా 100%అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రైతు భరోసా రుణమాఫీ అంతా అసంపూర్తిగానే మిగిలిందన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు లేదా ఉద్యోగాలు ఇతర అనేక వాగ్దానాలన్నీ కూడా నెరవేర్చు లేక పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. ఇంద్రమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇవ్వాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ ఇదేనని గుర్తు చేశారు. అసలు ఇందిరమ్మ గృహాల్లో ఎవరి పేర్లు ఉన్నాయో ఎవరి పేర్లు రాలేదో ప్రజలంతా చాలా అయోమయం స్థితిలో ఉన్నారని ఈ లిస్టులో స్పష్టత కొరత తీవ్రంగా ఏర్పడ్డదని వారు విమర్శించారు. ఆగస్టు ఒకటి రెండు తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభను నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించి ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఒకటో తేదీన కల్వకుర్తి పట్టణంలో మహాసభ ప్రారంభ సూచికగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని రెండో తేదీన ప్రతినిధుల మహాసభ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు హెచ్. ఆనంద్ జీ ఎస్ఎండి ఫయాజ్ వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ జిల్లా పి. నరసింహ ఈర్ల చంద్రమౌళి కొమ్ము భరత్ ఇందిరా పులిజాల పరశురాములు గడ్డం శ్రీనివాస్ సౌట మల్లేష్ గోపాల్ శివ శంకర్ శివ దార దాసు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు, కాంగ్రెస్ శ్రేణులు





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో డబ్బులు జమచేసినందుకుగాను నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని 167 జాతీయ రహదారిపై అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాలుస్తూ రైతులతో కలిసి రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను గత సోమవారం నుంచి అకౌంట్లలో జమ చేస్తోందని ఇవాళ ఏకంగా 15 ఎకరాల వరకూ ఉన్న రైతులకు డబ్బు జమ జమ చేసినందున 15 ఎకరాలు ఉన్న రైతులకు ఎకరానికి 6వేల చొప్పున 9 రోజుల్లో మొత్తం రూ.9 వేల కోట్లును రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించడం జరిగిందన్నారు. తొలకరికి ముందే రైతులకు పెట్టుబడి సాయం అందించిన తొలి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలిచింది. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల ను రైతు భరోసా కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని సంబరాలను జరుపుకోవాలని భట్టి విక్రమార్క ఇచ్చిన పిలుపుమేరకు రైతులు సంబరాలో బాగంగా మంత్రుల చిత్రపటానికి అభిషేకం చేసి బాణ సంచారం కాల్చి స్వీట్లు పంచుకున్నారు. రైతులు మేలుకోరేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన పంటకు మద్దతు ధర రైతు భరోసా వారి ఖాతలో జమచేసి రైతుల మనుషులు దోచుకున్నారని అందుకే ఈ సంబరాలు చేసుకోవడానికి ఉద్దేశమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికలు

- జిల్లా యువజన క్రీడాల అధికారి వెంకటేష్ శెట్టి


**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట అదిలాబాద్ కరీంనగర్లలో నాలుగవ తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నవోదు చేసుకొని మండల స్థాయిలో



ఎంపికైన విద్యార్థులు మరియు నేరుగా ఈనెల 26న జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి వెంకటేష్ శెట్టి మంగళవారము ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో హాజరైన విద్యార్థులకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం ప్రస్తుత పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డ్ ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు ఉదయము 8 గంటలకు గ్రౌండ్లో రిపోర్టు చేయగలరని ఆయన కోరారు.

# వన మహోత్సవం విజయవంతం చేయాలి





- రాష్ట్ర సిఎస్ కే.రామ కృష్ణా రావు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- లక్ష 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట లక్ష్యం.
- ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం.
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 24, (ప్రజాజ్యోతి) :** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాదా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసీ లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, కుడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 23 లక్షల ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. రాష్ట్ర మంత్రులు, జిల్లా పర్యటన సందర్భంగా ప్లాంటేషన్కు స్థలాలను గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ భాజపై,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడుశ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు చండీ హోమం



**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :** నేడు కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం నందు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ,రాష్ట్రం సుబిక్షం కోరకు,లోకకళ్యాణార్థం అమావాస్య నందు వీరభద్రుడికి విశేష అభిషేకం, అమ్మవారికి చండీ హోమం నిర్వహిస్తున్నామని దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. ఈ హోమం వలన విశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నది. ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహత్యాన్ని వర్ణించడం జరిగినది. విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి . వీరభద్రుడికి విశేషంగా అమావాస్య రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశ్రునివాళి

– టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 24, ప్రజాజ్యోతి :** ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ పేర్కొంది. దత్తు రెడ్డి మరణం జర్నలిస్ట్ సోదరులకు తీరని లోటు అని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ అన్నారు. హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్న దత్తురెడ్డి మరణం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచిందని తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, దత్తురెడ్డి హఠాత్ మరణం తీరని లోటుగా భావిస్తూ టిడబ్ల్యూజెఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ సిబ్బందిని అభినందించిన డిప్యూటీ కమీషనర్



**పరకాల, జూన్ 24, ప్రజాజ్యోతి :** పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్లకు చెందిన ధరావత్ ధన్ సింగ్ పదేపదే గుడుంబా నేరాలకు పాల్పడుతున్నందున ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, రూరల్ ఎక్సయిస్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ తాతాజీ ఆధ్వర్యంలో పీడీ యాక్ట్ నమోదు చేయగా వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద ఉత్తర్వుల మేరకు ముద్దాయిని 2024 నవంబర్ 25 న చెర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. ముద్దాయి భార్య ముద్దాయిని పీడీ చట్టం క్రింద నిర్బంధించడంను సవాలు చేస్తూ హైకోర్టుకు పిటిషన్ పెట్టుకోగా ప్రమాదకరమైన గుడుంబా కేసుల్లో పీడీ చట్టం క్రింద నిర్భందించడం సబబేనని కోర్ట్ తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు వరంగల్ రూరల్ సూపరింటెండ్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ తాతాజీ, ఎస్సై జ్యోతి, సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి - ఎస్ఐ సాయిబాబు



**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ముల్కనూర్ ఎస్ఐ నంద్రు సాయిబాబు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని మంగళ వారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రగ్స్కు వ్యతిరేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. ఒకప్పుడు ముఖ్య పట్టణాల్లో మాత్రమే ఈ సంస్కృతి ఉండేదని నేడు పల్లెల్లోకి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విస్తరించడం దురదృష్టకరమన్నారు. యువతను కాపాడుకోవాలంటే తల్లిదండ్రులు సైతం వారిపై నిఘా పెట్టడం అవసరమని భావించారు. గంజాయి, డ్రగ్స్ రహిత మండలంగా భీమదేవరపల్లి ని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి

– ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

– తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన చెప్పాల ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కులచెర్ల మండలం పుట్టపహాడ్ ,ఖమ్మం జిల్లా వైరా మండలంలో కనిగిరి గ్రామములో అర్ధరాత్రి శనివారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు . భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన కులవివక్ష ఇంకా కొనసాగుతూ రోజు రోజు పెరిగిపోవడం ఎస్సీ ,ఎస్టీ, బీసీల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు భారతదేశ వ్యాప్తంగా జరగడం సిగ్గుచేటు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే మనదేశంలో అంబేద్కర్ ను అవమానపరచడం సిగ్గుచేటు. మహనీయుల విగ్రహాల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పరుస్తూ మహనీయుల విగ్రహాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

## ముల్కనూర్లో హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి



**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :** ముల్కనూరులో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో నూతనంగా శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ (పాత డాక్టర్ జయంత్ కుమార్ హాస్పిటల్ ప్రాంగణంలో) మంగళవారం ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభం కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య ఆహ్వానంపై జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రవీణ్ రెడ్డి ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే అన్ని సౌకర్యాలతో కూడిన వైద్యం అందుకోవాలన్నదే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయంఅని పేర్కొన్నారు. ఆసుపత్రిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేలేర్ మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మండల నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, అలాగే వేలేరు, భీమదేవరపల్లి మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునిటీ కోసం తండ్లటా



**వరంగల్ తూర్పు జూన్ 24 ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 వ డివిజన్ చింతల్ ప్రాంతంలో డిప్యూటీ మేయర్ డివిజన్లో త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతూ రోడ్డు పై కాలి బిందలతో బైటయించి నిరసన తెలియచేసారు. ఆర్ఎస్ నగర్లో 80 ఇండ్లకి గత ఎనిమిది నెలలుగా నీటి కష్టాలు.ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యం.సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేసిన మహిళలు..ప్రజల కష్టాలను వెంటనే పరిష్కరించాలని బిజెపి నాయకులు ఆడేప వెంకటేష్ డిమాండ్ చేశారు.

## హసన్ పర్తిలో రైతు భరోసా సంబురాలు

– నాయకులకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**హసన్ పర్తి, జూన్-24(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు,రైతులు హసన్ పర్తి, ఎర్రగట్టుగుట్ట జంక్షన్ లో రైతు భరోసా నిధులు 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు గాను బాణాసంచా కాల్చి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. పో రెడ్డి మహేందర్ రెడ్డి. బ్లాక్ %ఇ% ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి లుమాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఏడాది న్నర కాలంలోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ప్రజా ప్రభుత్వం. రాష్ట్ర వ్యాప్తంగా9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, డివిజన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, జిల్లా యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్స్ 30 వరకు పొడిగింపు

- ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి




**జనగామ, స్టేషన్ ఘనపూర్, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** జనగాం జిల్లా పెంబర్తిలో గల స్టేషన్ ఘనపూర్ బ్రాంచ్ కు చెందిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ ని మరొకసారి పొడిగిస్తూ ఈ నెల 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కళాశాలలో బీస్సీ ఎంపీసీ, ఎమ్ఎస్సిఎస్, ఎమ్ఇసిఎస్, ఎమ్ పిసిఎస్, బీజడ్సి, బి కామ్ సిఏ మరియు బి.ఏ (ఇపిహెచ్) కోర్సులు ఉన్నాయని, ఇంటర్ పాస్ అయిన ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 30లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్, నోటుబుక్స్, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు, ప్రతి నెల కాస్మొటిక్ అమౌంట్ 275/- రూపాయలు, అందజేస్తామని వారు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7013310928, 9441255110 నంబర్లకు సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం, జూన్ 24. ప్రజాజ్యోతి :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం మండలంలో పర్యటించారు. మండలంలోని మీనాజిపేట గ్రామంలో పిల్లి లక్ష్మీ కోనంపేట గ్రామంలో కోరండ్ల ప్రమీలమ్మలు ఇటివల మరణించగ వారి చిత్రపటాలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు.వజీనపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పుట్ట మధుకర్ వెంట రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడీ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూన్ 24 :** బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. జక్కన్న సంజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనునిత్యం బీసీల హక్కుల కోసం పోరాడుతున్న యోధుడు అని అభివర్ణించాడు, బీసీల కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ బీసీల కులగణన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమర నిరాహార దీక్ష చేసి చావు చివరి అంచుల వరకు వెళ్లి కుల గణన సాధించిన వీరుడని, ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలకు కోసం మేమెంతో మాకు అంత సాధించాలనే అనే ఉద్దేశంతో బీసీలను చైతన్య పరుచుతూ గ్రామ గ్రామాన చైతన్యపరచాలని కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మస్థలమైన వంకాడి నుండి అలంపూర్ వరకు రథయాత్ర నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బండి రమేష్, కృష్ణ, నేరెళ్ల కుమార్, కాటిపెల్లి సతీష్, ఉమర్ ఆలీ, శ్రీను, రామకృష్ణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్పై అమెరికా సామ్రాజ్యవాద దాడులను ఖండించాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 24 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో ఇరాన్పై అమెరికా దాడులను ఆపాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా దేశాలు ఇరాన్ దేశంపై యుద్ధం వెంటనే ఆపాలని కోరారు.ప్రపంచ దేశాలు శాంతి నెలకు కొలపాలని వారన్నారు. యుద్ధం సరైన పద్ధతి కాదన్నారు.అమెరికా సామ్రాజ్య వాదాన్ని నెలకొల్పాలని పచ్చిమ ఆసియాపై ఆదిపత్యం చేసుకోవాలని దురుద్దేశంతో ఇరాన్పై దాడులు చేపించడం జరుగుతుందన్నారు.ఇరాన్ అణుఅయుధాలను తయారు చేస్తుందని ప్రపంచానికి తప్పుడు సంకేతాలు తీసుకవచ్చి యుద్ధం చేస్తున్నారని అన్నారు. యుద్దాల వల్ల వేలాదిమంది ప్రజలు అన్యాయంగా చనిపోతున్నారని, పెద్ద ఎత్తున ఆస్తుల నష్టం జరుగుతుందని తెలిపారు.యుద్ధం వద్దు శాంతి ముద్దు అని ట్రంపుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ సుధాకర్ రెడ్డి మాతంగి రాంచందర్ క్యాతరాజు సతీష్ నెరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్ పీక రవికాంత్ గోనెల తిరుపతి రమేష్ చారి గోలి లావణ్య శ్రావణి పల్లెర్ల రజిత శ్రీలత వాసం రజిత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 24 :** మంగళ వారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన (వివిఆర్) పౌండేషన్ చైర్మన్ వెంకట్రాములు

**చింతపల్లి జూన్ 24 (ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండలంలోని విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ముత్యాల రామూర్తి ని (వివిఆర్ ) ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వ్యాపారవేత్త వెంకట్రాములు మాట్లాడుతు మండలంలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని అప్పుడే పోలీసులు సులువుగా వాళ్ళ డ్యూటీ వాళ్ళు చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తారన్నారు. పార్టీలకు అతీతంగా పోలీసులు న్యాయబద్దంగా పని చేయాలనీ అయన విజ్ఞప్తి చేశారు.

## ఇరాన్ పై అమెరికా దాడిని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దహనం

**మిర్యాలగూడరూరల్, జూన్ 24,(ప్రజాజ్యోతి):**
ఇరాన్ పై అమెరికా దాడిని నిరసిస్తూ మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో మండలంలోనియాద్గార్పల్లి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,




పోతినేని సుదర్శన్ లు మాట్లాడుతూ ఇరాన్ లో అణుబాంబులు ఉన్నా యనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాలపై, సంపద పై దాడులు చేస్తున్నదని ఆరోపించారు. అమెరికా ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు స్పష్టంగా అణు బాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని, తమఆధిపత్యం కోసం ఇరాన్ పై యుద్ధం చేస్తున్నాడని విమర్శిం చారు. ప్రపంచంలో ప్రస్తుత జరుగుతున్నపరిణామాలు చూస్తే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉన్నదన్నారు. యుద్ధాల వలన ప్రాణ, ఆస్తి, సంపద నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వలన నిత్యవసర వస్తువులు, చమురు ధరలు పెరుగుతాయని వీటి ప్రభావం సామాన్య లపై పడుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. ట్రంప్ వైఖరి నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలోఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్ట య్య, సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి ప్రాంతీయ పశువైద్యశాలను మంగళవారం జిల్లా పశు



వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు వైద్య డాక్టర్లు రైతులకు అందుబాటులో ఉండి రాబోయే వర్షాకాలంలో పశువు ల్లో ఎటువంటి రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ సమయంలో డాక్టర్ రవిప్రసాద్ సహాయ సంచాలకులు, సిబ్బంది బుచ్చిబాబు ఉన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

### హెచ్ఎం గుడిపాటి కోటయ్య

**మిర్యాలగూడరూరల్, జూన్ 24,( ప్రజాజ్యోతి ):**
మిర్యాలగూడ మండలం లోని జప్తి వీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి



శ్రీ చరణ్ సహకారంతో ప్లేటు, వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల బాగు కోసం కస్తూరి ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా కృషి చేస్తుందని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల అవసరాలను దృష్టి యందుంచుకొని వారికి సహకరించడంఅభినందనీయమన్నారు.దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, విద్యార్థులు దాతలందించే సహకారంతో బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి తాము చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహకారం అందించాలని, అప్పుడే దాతల సేవలకు ప్రతిఫలం లభించినట్లు అవుతుంది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యా యులు వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి,టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తుంది

### అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం... ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్

**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):**
ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించి అనంతరం పిసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజా పాలనలో మహిళలు, రైతులు, రైతు కూలీలు, నిరుద్యోగులు పేదలకు సబండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం దేశంలో ప్రజలకు మేలు చేయలేదన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. నేడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని తెలిపారు.



ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ పథకం ప్రారంభించి ప్రతి నిరుపేదకు నిర్మించి ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం తథ్యమని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, పెండెం రామ్మూర్తి,గౌతమ్ రెడ్డి, మాచర్ల అనిల్,మహిళ కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ, మారగాని వెంకటయ్య, నారాయణదాసు వెంకన్న, హేమ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుభరోసా సంబరాలకు భారీగా కదలిన రైతులు..!

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ):**
రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు భరోసా సంబరాలకు మిర్యాలగూడ




నుండి మంగళవారం రైతులు భారీగా తరలి వెళ్లారు. రైతులు వెళ్తున్న బస్సులను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లోనే 90 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా పథకం అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినా అతి తక్కువ సమయంలోనే దేశంలోనే మొట్టమొదటిసారిగా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని నిరూపించిందన్నారు. రైతుల పక్షపాతిగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న అమలు చేస్తున్న పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. హైదరాబాదులోని రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబరాలకు మిర్యాలగూడ నుండి రైతులు భారీగా తరలివెళ్లి అభినందనలు తెలుపనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీ లో మద్యం (బెల్ట్ ) గోలుసు దుకాణలు బంద్ చెయ్యాలి

### తెలంగాణ మలి దశ ఉద్యమ నేత, బీజేపీ నేత సంజయ్ దాస్ గౌడ్

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
చిట్యాల పట్టణంలో విచ్చలవిడిగా వెలిసిన మద్యం బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని అందుకు తగిన చర్యలను తీసుకోవాలని ఎక్సైజ్, పోలీస్ శాఖలను తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల్లి గల్లి లో రాత్రి పగలు లేకుండా మద్యం గొలుసు దుకాణాలు నిరంతరం నడుస్తున్నాయని దీనివలన పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాలు, పాఠశాలల సమీపంలోనే మద్యం గొలుసు దుకాణాలు ఉండడం వల్ల మహిళలు విద్యార్థులు తాగుబోతుల వలన అసౌకర్యానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని దేవాలయకొచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో అర్ధరాత్రులు బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మడం వలన రాత్రుల్లో కాలనీలలో కొత్త కొత్త వ్యక్తులు సంచారిస్తున్నారని ప్రజల భద్రత విషయంలో ఆందోళన కలుగుతుందని సంజయ్ దాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో నాసిరకం మద్యం అమ్మడం వలన వ్యవసాయ ఇతర కూలీలు యువత ఆ మద్యం సేవించడం వలన



చిన్న వయసులోనే చనిపోతున్నారని వారి ఆరోగ్యం పూర్తిగా క్షినిస్తుందని ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్న%శీ% అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిట్యాల లో మద్యం షాపులు రాత్రి పది గంటలకు మూసివేస్తే పట్టణంలోని మద్యం బెల్టు దుకాణాలు 24 గంటలు ఎవరి అనుమతి, అండదండలతో నిర్వహిస్తున్నరు అని సంజయ్ దాస్ గౌడ్ ప్రశ్నించారు. వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లు బీర్లు బెల్ట్ షాపుల్లో దొరుకుతున్నాయని, వైన్ షాపుల పక్కన సిట్టింగ్లు నిర్వహించాలి అంటే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉన్నాయని, పట్టణంలో ప్రజా నివాస ప్రాంతాల్లో కాలనీలలో, ఇండ్ల ల్లో మద్యం బెల్ట్ షాపుల్లో సిట్టింగ్లు నిర్వహిస్తూ, మద్య%శీ% ప్రియులకు ఇష్టమైన వంటలు చేస్తూ వ్యాపారం చేయడానికి ఎవరు అనుమతి ఇస్తున్నారని, ప్రజల, యువత ఆరోగ్యాలతో ఆటలాడుతున్న మద్యం బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేరని ఆయన ప్రశ్నించారు. త్వరలో మద్యం గొలుసు (బెల్ట్) షాపులు మూసివేయాలని చిట్యాల పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు, మహిళా సంఘాలు యువజన, విద్యార్థి సంఘాలు కలుపుకొని ప్రత్యేక్ష ఉద్యమ కార్యాచరణ చెప్పాడుతామని మద్యం బెల్టు దుకాణాలను పూర్తిగా బంద్ చేసే విధంగా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి పేదవాడు ఆత్మగౌరవాన్ని పెంచిన ఇంద్రమ్మ ఇండ్లు

### తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు

**మునుగోడు, జూన్ 24(ప్రజా జ్యోతి న్యూస్):**
మునుగోడు మండల కేంద్రంలోని ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు గంగోరి గూడెం. కచలాపురం. రావి గూడెం. గ్రామాలలో నీ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజా గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయడం జరిగింది
ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ముగ్గు పోయించి శంకుస్థాపన చేయించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం ద్వారా అందించే ఐదు లక్షల రూపాయలు ప్రతి ఒక్క లబ్ధిదారుడు పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ఎంపీడీవో విజయభాస్కర్. కచలాపురం మాజీ రామచంద్ర,రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,గోపాగొని పాపయ్య,. శ్రవణ్, గణేష్ అశోక్,స్వామి, వెంకన్న,శవగొని మహేష్, గోపగోని మహేష్,గోపగోని స్వామి గోపగోని బాలరాజ్, తదితరులు,పాల్గొన్నారు..



# పరామర్శ..

**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని గానుబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పంజాల సోమయ్య ఇటీవల మరణించగా మంగళవారం



ఆయన స్వగ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమానికి గాదరి కిషోర్ కుమార్ హాజరై సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,గుండగాని రాములు గౌడ్, యువజన నాయకులు గుండగాని కిరణ్, దుర్గయ్య, శ్రీహరి, తునికి సాయిలు, సోమయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పండుగ సంబరాలు ఎందుకోసం..?

### రైతు భరోసా 4 విడతలు ఎగ్గొట్టినందుకా?

**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత యాసంగి లో రెండుసార్లు,వానకాలం పూర్తిగా రైతులకు రైతుభరోసా ఎగగొట్టి ఇప్పుడేదో గొప్పగా ఉద్ధరించినట్టు సంబరాలుచేసుకోవడం విడ్డురంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఎద్దేవా మంగళవారం తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో విలేఖరులతో మాట్లాడుతూ....గత యాసంగి దాన్యాన్ని కొనుగోలు చేయకుండా నెలలతరబడి కల్లాల్లో వడ్లు తడుస్తుంటే రైతుల గోస పెట్టినందుక సంబరాలు అని ప్రశ్నించారు. భీమా ప్రీమియం చెల్లించకుండా ఎగగొట్టి చనిపోయిన రైతులకు భీమా రాకుండ



చేసినందుక సంబరాల.. ఎందుకోసం.. అని అన్నారు. ఈ సీజన్ లోనైనా అందరి రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్న అందరికి ఇస్తామని ప్రగల్బాలు పలికిన మీరు హైదరాబాద్ చుట్టు ఉన్న రెండు లక్షల మందికి ఎగొట్టినందుకు సంబరాలు చేస్తున్నారా అని అన్నారు. ఐదు దిశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా? అని అన్నారు. నాలుగు సార్లు రైతు భరోసా కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండుగ పేరుతో సంబరాలు చేయాలి అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రైతులు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ గుగులోతు వీరోజీ నాయక్ నాయకులు గోపగానీ వెంకన్న, అన్నెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలంటూ నవీన్ నికోలస్‌ని కలిసి విజ్ఞప్తి చేసిన లింగంగౌడ్

**మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ):**
ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ఢిల్లీ తరహాలో ఆర్డినెన్స్ తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మంగళవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ నో ప్రాపర్టీ నో లాస్ కింద ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేయాల్సిన టువంటి విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులతల్లిదండ్రులను రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయన్నారు. తల్లిదండ్రులబలహీనతను ఆసరాగా చేసుకొని



ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలో అడుగు పెట్టింది మొదలు పెన్ను పెన్సిల్ నుండి పుస్తకాలు, యూనిఫామ్లు,షూస్,టై,బెల్ట్ యదేచ్ఛగా అమ్ముతు పాఠశాలలను బిజినెస్ సెంటర్లుగా మార్చారని అన్నారు. అధిక ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారాయని అన్నారు. రాష్ట్రంలో విద్య హక్కు చట్టం ఊసే లేదని దీనిపై తక్షణమే స్పందించా ల్సిన అవసరం ఉందన్నా రు.

## బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి సాలే రామారావు

**కోదాడ టౌన్, జూన్ 23 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణానికి చెందిన సాలే రామారావు(చంటి) కోదాడ నియోజకవర్గ బిఎస్పి పార్టీ ఇన్చార్జిగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ మేరకు ఆయన ఆజాద్ నగర్ లో ఉన్న తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాలే రామారావు మాట్లాడుతూ.. పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడుగా ఉండడం చేత బిఎస్పి పార్టీకి సమయం పూర్తిగా కేటాయించలేక పోతున్నానని బిఎస్పి పార్టీలో ఉన్నంతకాలం తనకు సహకరించి తనను ఆదరించిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన



రాజీనామా పత్రాన్ని బిఎస్పి పార్టీ కార్యాలయానికి పంపిస్తున్నట్లుగా ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వెల్లడించారు.

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల
## పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి, జూన్ 24: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి మహిళా కోటీశ్వరులుగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. 70 లక్షల మంది డ్రాక్వా గ్రూపులలో ఉన్నారని , వారికి రుణాలు ఇచ్చి, సోలార్ వంటి ప్లాంట్లను వ్యాపారం చేయడానికి ప్రోత్సహిస్తున్నమని అన్నారు. మహిళలు బస్సులు కొనుక్కొని ఆర్టీసీలో అద్దెకు ఇవ్వాలని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. మొత్తం 281 చెక్కులు మండల వారీగా సిరికొండ మండలం 44 చెక్కులు,ధర్పల్లి మండలం 73 చెక్కులు, డిచ్పల్లి మండలం 31 చెక్కులు,మోపాల మండలం 40 చెక్కులు,నిజామాబాద్ రూరల్ మండలం 49 చెక్కులు 2 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, యువజన నాయకులు ఉమ్మాజీ నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ,సాయి రెడ్డి, అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుబాబు, శాంసన్, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### యువత మత్తు పదార్థాల జోలికి
## వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దు



బాల్కొండ ఆర్ సి జూన్ 24 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ పోలీసు వారి ఆధ్వర్యంలో భీంగల్ పట్టణం నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ బృందం తో కలిసి గంజాయి, డ్రగ్స్ సేవించడం, కల్తీకల్లు, త్రాగటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. గంజాయి వాడకం వల్ల వచ్చే కొన్ని దుష్ప్రభావాలు మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోలి పోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర కార్యకలాపాల్లో జారిపోవడం, వంటి వాటి గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపినరు. ఇట్టి కార్యక్రమం నందు భీంగల్ ఎస్.ఐ జి. మహేష్, ఐసిడిఎస్ బృందం మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎవరైనా కల్తీ కళ్ళు అమ్మిన, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

## కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



ధర్పల్లి,జూన్24(ప్రజా జ్యోతి) మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ధర్పల్లి మండలానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. . చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శాంత, ఆర్ ఐ రాజేశ్వర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదరి పోతన్న, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు భగవాన్ రెడ్డి, చేలిమెల శ్రీనివాస్,అర్జున్, ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



బాన్సువాడ జూన్ 24( ప్రజా జ్యోతి) ఆర్ సి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో భరోసా సాయం అందజేసినందుకు మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఎఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. రైతు భరోసా సాయం అందడం ద్వారా రైతుల ఇళ్లలో ఆనందం వెల్లి విరిసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ఎకరానికి రూ. 12 వేలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్, అంజిరెడ్డి, హన్మాండ్లు, అజీమ్, నార్ల సురేష్, ఎజాస్, శ్రీధర్, మోహన్ నాయక్, దాసరి శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దాడిని ఖండించాలి
– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 24: ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుధవదాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదురుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికన్ సామ్రాజ్యవాద దేశ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మార్కెటు ను జయించటం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకుని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్ పాకిస్తాన్ దక్షిణ కొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుంది అని అన్నారు ఒక కుక్కను చంపాలంటే దాని పిచ్చుకగా చేసి ప్రచారం చేయాలనే సామెత ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాములు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు అమెరికాను సామ్రాజ్యవాదులకు ఇది వెన్నుతో పెట్టిన విద్య అని గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి సంపాలని కుట్రలు చేసింది అనుభవములు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర 100లకొద్దీ అనుభవములు ఉన్నాయని అమెరికానే చెప్పింది కదా మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయటం లేదని ప్రశ్నించారు అమెరికా అగ్రారాజ్యమైన దేశం అమెరికా చిన్న చిన్న దేశాలను విచ్చనకరులుగా చేసి తన చెప్పు చేతుల్లో రాని దేశాలపై బాంబులతో యుద్ధం చేసి బెదిరింపులకు దిగుతా ఉంది చిన్న దేశాలకు ఈ విధంగా బెదిరిస్తుంది మరి ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది అనుకుంటాడో ఆ దేశం మీద దండయాత్ర చేయాలంటే ఆ దేశాన్ని నాశనం చేసేదాకా తన పంతం ఎక్కించుకుంటాడు ఈ రకమైన దాడులను ప్రజాస్వామికవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ ప్రకాష్, జి పరమేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి సురేష్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అనీష్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

### గంజాయి, మత్తు పదార్థాల
## నియంత్రణపై అవగాహన సదస్సు





బాల్కొండ జూన్ 24 ప్రజాజ్యోతి(రూరల్): బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ రజి అస్లాం అధ్యక్షతన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఐసిడిఎస్, పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గాల వైపు పోకుండా ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రజి అస్లాం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ మజారుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి తదితరులు మాట్లాడారు. లెక్చరర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.

### చారిటబుల్ ట్రస్ట్
## ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ నోట్ బుక్స్

బాల్కొండ ఆర్ సి జూన్ 24 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లోని ఎంపీయుపిఎస్ పురానిపేట్ పాఠశాలలో ఈరోజు పద్మ గంగయ్య వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పెన్సిల్ పెన్ను పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ సార్ ముఖ్యఅతిథిగా మరియు మండల విద్యాధికారి స్వామి సార్, పి ఆర్ టి యు అధ్యక్షులు ఎడ్ల శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాస శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల వీడిసి సభ్యులు గ్రామ ప్రముఖులు సురేష్ గారు గ్రామస్తులు పాల్గొన్నారు



## చెత్తాచెదారాన్ని డ్రైనేజీల్లో వేయాలి
కాసుల బాల్ రాజ్





బాన్సువాడ జూన్ 24 (ప్రజా జ్యోతి)ఆర్ సి డ్రైనేజీలో చెత్త చెదారం వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచించరు. పట్టణంలోని 1వ వార్డులో మంగళవారం విస్తృతంగా పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా ముఖ్యంగా ప్లాస్టిక్ ,మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజి రెడ్డి, నార్ల సురేష్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలేఖ్, ఎజాజ్, బాబా, పిట్ల శ్రీధర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్
## కమిటీ ఆధ్వర్యంలో రైతు సంబరాలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. మంగళవారం కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాన కాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా రైతు ఖాతాలో రైతు భరోసా జమ చేసినందుకు కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా మార్కెట్ కమిటీ చైర్మన్ అధ్వారంలో డైరెక్టర్లు రైతు సంబరాలు చేసుకుంటు టపాకాయలు పేల్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిందాబాద్ షబ్బీర్ అలీ, జిందాబాద్ నినాదాలు ఇచ్చి సంబరాలు జరుపుకున్నారు.

## కుమ్మరి గల్లీలో దీపాల వెలుగు కోసం ప్రజల పోరాటం



కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి 24: భిక్నూర్ టౌన్, కుమ్మరి గల్లీ నివాసితులు గత కొన్ని సంవత్సరాలుగా రాత్రి 6 సమయంలో సరైన విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటి కారణంగా స్థానికులు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఈ విషయంపై స్థానిక నాయకుడు గంగల రవీందర్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. కుమ్మరి గల్లీ వాసులతో కలిసి గంగల రవీందర్ కలిసి గ్రామ పంచాయితీ సెక్రటరీ గారిని కలిసి ఈ సమస్య తీవ్రతను వివరించారు. కాలనీ వాసులు తమ కష్టాలను వివరిస్తూ తక్షణమే విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం స్వీకరించిన పంచాయితీ సెక్రటరీ కుమ్మరి గల్లీ ప్రజల సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంగల రవీందర్ చొరవ మరియు స్థానిక ప్రజల ఐక్యతతో ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని కుమ్మరి గల్లీ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట తమ కాలనీలో వెలుగులు నిండి భయం లేని వాతావరణం ఏర్పడాలని వారు కోరుకుంటున్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన వారోత్సవాలు




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళ్యాణ బృందం ప్రభుత్వ హైస్కూల్ మాచారెడ్డి లో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నిరాహారపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు, గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడద్దని మహిళలకు చిన్న పిల్లలకు జరుగు అత్య నేరాలు, బాల్య వివాహాలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల పట్ల భరోసా టీం అవగాహన కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే 1098 కాల్ చేయాలని మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో 100 డైల్ సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగపడుతుందన్నారు. మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియాలో జరుగు నేరాలు సామాజిక అంశముల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెడ్ కానిస్టేబుల్ చౌకత్, ప్రధానోపాధ్యాయులు, పోలీసు బృందం హెచ్ సి ఎస్ రామంచ తిరుపతిలు విద్యార్థులు పాల్గొన్నారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు
## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట్,జూన్24(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డిలోని నూతన బస్టాండ్ ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం పోచారం వద్ద నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ జడ్పీటీసీ



నాగిరెడ్డిపేట్,జూన్24(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టు వద్ద ఉన్న గంగమ్మ తల్లిని మంగళవారం నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పోచారం ప్రాజెక్ట్ నిండు కుండల నిండాలని గంగమ్మ తల్లికి మొక్కుకున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఐదు కొబ్బరికాయలతో మొక్కులు మొక్కి,ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండిన అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రాజెక్టు వద్ద గల గంగమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకుంటానని,ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులు పచ్చని పైళ్లతో కళకళలాడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, లక్ష్మీకాంతం శ్రీనివాస్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ ప్రభుత్వం ఉగ్రవాదులను ప్రోత్సహించడం సరికాదు



కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు విలేకరుల సమావేశంలో జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పహల్గామ్ లో భారతీయులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దేశంలో టూరిస్టులపై కాల్పులు జరిపి చంపడం మానవ హక్కులకు భంగం కల్పించడం అని ఇలాంటి ఉగ్రవాదులకు పాకిస్తాన్ లాంటి దేశం సపోర్ట్ చేయడం సరికాదని మానవత్వం లేకుండా మనుషులను చంపుతున్న ఉగ్రవాదులకు భారతదేశ ఆర్మీ పౌరులు తగిన బుద్ధి చెప్పడం ఇంతవరకు కేవలం అది ట్రయల్ గా మాత్రమే చేయడం జరిగిందని భారతదేశ ఆర్మీ పౌరులు కేవలము ఉగ్రవాదులపైనే దాడి చేసి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని ఇప్పటికైనా ఉగ్రవాదులు ఎక్కడున్నా తమ తీరును మార్చుకోకపోతే భారతదేశం ఆర్మీ పౌరులు వెతికి గుణపాఠం చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి జిల్లా మీడియా ఇన్చార్జ్ సంకి నారాయణ రాజంపేట మండల చైర్మన్ గండెం నాగభూషణం. పాల్వంచ మండల చైర్మన్ అంబాల రవి. పాల్గొన్నారు.

### బాలికను మందలించినందుకు
## విధుల్లో ఉన్న ఉపాధ్యాయున్ని చితకబాదిన తండ్రి



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 24: కామారెడ్డి కేంద్రంలోని హనుమాన్ మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న వైష్ణవి అనే బాలిక మైథిలి అనే మరి బాలికతో తరగతి ఉపాధ్యాయుని అనుమతితో బయటకు వెళ్లగా తిరిగి వచ్చే క్రమంలో ఎక్కడికి వెళ్ళారని ప్రశ్నించిన మరో ఉపాధ్యాయుడు బాలకృష్ణ అనే ఉపాధ్యాయుడు ఎవరితో మాట్లాడవద్దని ఎందుకు బయటకు వెళ్లారని మందలించాడు ఆగ్రహించిన తండ్రి వద్ద సాయి క్రిష్ణకు తెలిపిన బాలిక మైథిలి.ఈ రోజు ఉదయం పాఠశాలకు వచ్చి కారణం అడగకుండా బాలకృష్ణ అనే ఉపాధ్యాయుపై దుర్భదలాడుతూ చితకబాదిన వడ్ల సాయి కృష్ణ,పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయుడు బాలకృష్ణ. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు.

# ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

– అడిషనల్ డీఆర్డీఓ సుధీర్



**తొగుట జూన్ 24( ప్రజా జ్యోతి ):** మండలంలోని ఎం ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పతదికారులకు శిక్షణ నిర్వహించినట్టు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ లీడర్లతోపాటు గ్రూప్ సభ్యులు కూడా లీడర్లుగా ఉ ఒడడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి మహిళ సంఘాలను ముందుకు తీసుకువెళుతుందని పేర్కొన్నారు. గ్రూపులలో చిన్న సంఘమైన యాక్టివ్ గా ఉన్న సభ్యులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో వారు నిర్వర్తించే విధులను వారికి వివరించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గ్రూప్ సభ్యులు,లీడర్లుగా ఉన్న వారు గ్రామ సంఘానికి సభ్యులుగా ఉండవచ్చనే మార్పును తొగుట మండలంలో రెండు నెలల క్రితమే చేశామన్నారు. కొత్తగా వచ్చిన వారికి గ్రామ సంఘం తరఫున వారు నిర్వర్తించే విధులను తెలిపేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సభ్యులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షణను సీఆర్పీలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ సంఘం ముందుకు సాగే విధానంతో పాటు,ఆడిట్, వివోఎ ల జీతభత్యాలను గురించి వివరించడం జరుగుతుందన్నారు.ముఖ్య అతిథి గా అడిషనల్ డిఆర్డీఓ సుధీర్ సర్ హాజరు అయ్యి వీటితోపాటు ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు, మహిళా శక్తి బజార్ ప్రారంభించడం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు యూనిఫామ్ కుట్టడం, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్లు ఏర్పాటు చేసుకోవడం, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, జిల్లా సమాఖ్య ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు మరియు లోన్ ఇన్స్యూరెన్స్ మరియు ప్రమాద బీమా చేసుకోవడం నిమిత్తం మహిళా సంఘాలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగింది అని అన్నారు. సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్య క్రమంలో విద్యాసాగర్, వాసుదేవ్, సరస్వతి, రేణుక, భాస్కర్, రజిని, విజయ, వరకు రష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది రైతుల సంక్షేమ ప్రభుత్వం



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ది రైతుల సంక్షేమ ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని నర్సాపూర్ వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెట్టుబడి కింద రైతు భరోసాను అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి బానసంచ కాల్చి రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ పెట్టుబడి కింద ఎకరానికి 6000 వేల రూపాయలు రైతు భరోసాగా రైతుల ఖాతాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జమ చేశారు అని అన్నారు. రైతులకు ప్రజలకు మహిళలకు ఇచ్చిన మాటలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నది అని అన్నారు. రైతులకు కూడా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంచి విజయంతో ముందుకు వెళ్తున్నారు అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. పెట్టుబడి కింద రైతులకు సాయం అందుతుంటే వారందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మనసారా ఆశీర్వదిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట మహేందర్, అర్షద్ హుస్సేన్, గ్యాదరి మధు, గాయాసుద్దీన్, నజ్జు, కావేరి పద్మా రెడ్డి, రాజ్ రెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్, సలీం, పవన్ పాల్గొన్నారు

# ఏఐటీయూసీ జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి

– ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్

– కరపత్రం ఆవిష్కరించిన ఏఐటియుసి నాయకులు

**కల్హే ర్. 24.జూన్. ట(ప్రజాజ్యోతి** కార్మిక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తాం కనీస వేతనాలు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహిస్తాం సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా కార్మిక సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన చేపడతారని అన్నారు కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కార్మికుల వ్యతిరేకంగా చట్టాలకు ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం జిల్లా మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుంద్దన్నారు ఈ సందర్భంగా ఈ మహాసభలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఎఫ్ సి అమాలి కార్మికుల గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతుంది ఈ మహాసభ లో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బి లక్ష్మి జిల్లా నాయకులు చిరంజీవి భవనిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ లో ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జూన్ 24** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండలంలోని శెట్టిపల్లి, రామయ్యపల్లి, బండపోసనిపల్లి ఏదులపల్లి, ఉప్పు లింగాపూర్ గ్రామాలలో పర్యటించి, కొత్తగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలు వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజులలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ సుమారు 9వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో రైతు భరోసా పథకం అమలు చేసినందుకుగాను, రైతు భరోసా నిధుల విడుదల పూర్తవుతున్న సందర్భంగా అన్ని గ్రామాలలో రైతు పండుగ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు, వెల్దుర్తి రైతు వేదికలో రైతులు



కృతజ్ఞతాపూర్వకంగా రైతు సంబరాలు నిర్వహించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసినటువంటి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఝాన్సీ, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, కృష్ణ గౌడ్, జెగ్గ శంకర్ గౌడ్, తలారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరు పల్లి ఎస్సైపై హెచ్ఆర్సీలో ఫిర్యాదు




**ప్రజా జ్యోతి సిద్ధిపేట కొండపాక/ కుకునూరు పల్లి :** చట్టాలను కాపాడుతూ బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు... డబ్బులు తీసుకొని అన్యాయానికి గొడుగు పట్టడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విలేఖరి పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయమని పోలీస్ స్టేషన్ కు వెళితే తిరిగి అదే విలేఖరిని దూషించి రౌడీషీట్ ఓపెన్ చేసి ఎన్కౌంటర్ చేస్తానని బెదిరించిన కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి తో పాటు మరికొందరిపై మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ)లో ఫిర్యాదు చేసినట్లు ఒక పత్రిక విలేకరి సురేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఒక పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నారు. అయితే కొంతకాలం క్రితం ఎంఎస్ సీడ్స్ కు చెందిన మహిపాల్, సంతోష్ రెడ్డి అను వ్యక్తులు తనతో పాటు కొంతమంది రైతులపై ఏప్రిల్ లో దాడి చేశారని వారి పై ఫిర్యాదు చేయడానికి వెళ్లగా కుకునూరుపల్లి ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి దురుసుగా ప్రవర్తించి, తనపై తప్పుడు కేసులు పెట్టి రౌడీ షీట్ ఓపెన్ చేసి ఎన్కౌంటర్ చేస్తామని బెదిరించినట్లు సురేష్ ఆరోపించారు. రైతులు, తనపై జరిగిన దాడి గురించి, ఎస్సై చర్య తీసుకోవడం లేదని తొగుట సిఐతో పాటు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ వారి నుంచి కూడా ఎలాంటి స్పందనలేదని పేర్కొన్నారు. ఇదే విషయమై రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు, తన కుటుంబానికి ఎమ్మెస్ సీడ్స్ కు చెందిన మహిపాల్, సంతోష్ రెడ్డిలతో పాటు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తిలతో ప్రాణహాని ఉందని, వారిపై చర్యలు తీసుకోని తనకు రక్షణ కల్పించాల్సిందిగా ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పై అవగాహన..

– హౌసింగ్ డిఈఈ సతీష్ తివారి



**కల్హే ర్/ నారాయణఖేడ్. 24. జూన్.ట ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డు అధికారులకు అవగాహన కల్పించినట్లు హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ తాండాలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తో కలిసి వార్డు ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు అర్బన్ మున్సిపాలిటీలో ప్రోరెంటేషన్ కార్యక్రమం పై అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు చేపట్టాల్సిన ఇంటి నిర్మాణం, బిల్లులు అందే విధానంపై, నిర్మాణం జరిగిన ప్రదేశంలో ఆన్లైన్లో ఫోటోలు అప్లోడ్ చేయడంపై అవగాహన కల్పించామన్నారు. అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అధికారుల సూచన మేరకు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు వంశి, అంకుష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పండరి, సత్యనారాయణ, సంజీవులు, కృష్ణ, రుక్మారెడ్డి, ప్రవీణ్, నయీమ్, సాయిలు, సంజీవులు, దేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదు

అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





**సంగారెడ్డి, జూన్ 24, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మిషన్ పరివర్తన నష ముక్త్ భారత్ మరియు మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు కళాశాల విద్యార్థులతో కలిసి వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భారతదేశాన్ని నశా ముక్త భారత్ గా నిర్మించాలని, యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరినారు మత్తు పదార్థాలకు బానిసై చదువులు పాడు చేసుకోవద్దని ఉన్నత చదువులు చదువుతూ యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు అనంతరం విద్యార్థులతో నష ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జిల్లా పోలీసు అధికారులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, నష ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

– విద్యార్థులు మాధకద్రవ్యలకు బానిస కాకూడదు

– మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన – వెల్దుర్తి ఎస్ఐ రాజు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 24** వెల్దుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ రాజు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సై రాజు మాట్లాడుతూ విద్యార్థులు మాధక ద్రవ్యలకు బానిస కాకూడదని, ఒకవేళ బానిస అయితే చదువులో వెనుక పడుతున్నాము అని, బానిస కాకుండా ఉండాలని ఆ విధంగా అయితే మీ యొక్క జీవితము లో పై స్థానానికి ఎదగగలరని తెలియజేశారు. సెల్ ఫోన్ కు బానిస కాకూడదని వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ కూడా వాడకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మరియు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, చార్లెస్, నరసింహారెడ్డి, పద్మజ, శైలజ, అర్చన, నవనీత, జయసుధ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

– ఎ ఎస్సై సుధాకర్



**కొల్చారం (ప్రజాజ్యోతి )జూన్ 24:** మండలపరిధిలోని పోతం శెట్టి పల్లి ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం నాడు ఏ ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాల పై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, రాజు సిబ్బంది ఉన్నారు.


రైతు భరోసా సంబురాలకు

# తరలి వెళ్లిన తొగుట మండల రైతులు




**తొగుట జూన్ 24 (ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా నిధులు విడుదల పూర్తి అయినా నేపథ్యంలో రాష్ట్ర సచివాలయం లో జరిగె రైతు భరోసా సంబురాలకు దుబ్బాక డివిజన్ ఆత్మ కమిటి ఛైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు తరలి వెళ్లారు. ఆత్మ కమిటీ ఛైర్మెన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి దుబ్బాక డివిజన్ రైతుల పక్షాన కృత్షతలు తెలిపారు .ఈ కార్యక్రంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు అక్కం స్వామి , దేవునూరి పోచయ్య ,పిట్ల సతేయ్య ,బుర్ర నర్సింలు, భారత్,ప్రవీణ్, బల్లమ్మలు, మరియు రైతాంగం పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన కనిగిరి లింగం



**మనోహరాబాద్ , జూన్ 24 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామిని హైదరాబాదులోని ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ పీసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రీజినల్ కన్వీనర్ కనిగిరి లింగం కలిసి సన్మానించారు. మెదక్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జి మంత్రిగా నియమితులైన సందర్భంగా హర్ష వ్యక్తం చేశారు. వివేక్ నియామకానికి కృషి చేసిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి 2వ డ్యూటి మీట్ ముగింపు సందర్భంగా

# ఆర్మ్డ్ రిజర్వ్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్









**సంగారెడ్డి , జూన్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును మంగళవారం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ, జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే రోడ్డు మార్గాలను, మీటింగ్ ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని, ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి ఎ.ఆర్ డియస్పీ నరేందర్, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, డానియెల్, డాగ్ హ్యాండ్లర్స్ జగధీశ్వర్, మొగులయ్య, అంజయ్య, విశ్వనాత్, హనుమంతు, బాంబ్ డిస్పోజల్ టిమ్స్ ఉండి హరిసింగ్, జియా, ఇమ్రాన్, నారాయణ రావ్, షఫ్ఫి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని,ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్,వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి,ఉదయ్ కుమారి,దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకతే నా ఆత్మకథ పుస్తక సమావేశములో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వయంగా లిఖించిన ప్రజలకథే నా ఆత్మకథ పుస్తకానికి సంబంధించిన ధన్యవాదాల సమావేశంలో దత్తాత్రేయతో కలిసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులు శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు భిక్షపతి యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.సోమవారం చందానగర్ డివిజన్,దీప్తి నగర్ కాలనీలో బీజేపీ సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ నివాసంలో హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకానికి సంబంధించిన ధన్యవాదాల సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు భిక్షపతి యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా స్వయంగా బండారు దత్తాత్రేయ స్వహస్తాలతో వారి ఆత్మకథ పుస్తకాన్ని అందుకోవడం ఆనందకరం అని అన్నారు,ఈ పుస్తకాన్ని అందరూ చదవాలని కోరారు,ఒక ప్రజా నాయకుడి భావజాల పునాదిని, జీవిత పోరాటాన్ని,దేశాభివృద్ధిపై ఆయన దృక్పథాన్ని సమగ్రంగా వివరిస్తున్న ఈ ఆత్మకథ భవిష్యత్ నాయకులకు మార్గదర్శినిగా నిలుస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజవర్గ, డివిజన్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు



**కూకట్ పల్లి, జూన్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ విజయ శాంతి జన్మదిన వేడుకలు మంగళవారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ విజయశాంతిని వారి నివాసంలో కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో, మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషన్ ప్రధాన ఆన్‌లైన్ బెట్టింగ్ సిండికేట్ రద్దు



**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ టెలిగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్లు, అనధికార బెట్టింగ్ వెబ్‌సైట్‌లు మరియు మ్యూల్ ఖాతాల ద్వారా పనిచేస్తున్న అధునాతన ఆన్‌లైన్ బెట్టింగ్ సిండికేట్‌ను విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఈ నెట్‌వర్క్ మ్యాచ్ ఫిక్సింగ్ చిట్కాల తప్పుడు వాగ్దానాలతో యువతను క్రమపద్ధతిలో మోసం చేసింది మరియు లక్షలాది మందిని అక్రమ జూదం ప్లాట్‌ఫామ్‌లలోకి ఆకర్షించడానికి దూకుడుగా సోషల్ మీడియా ప్రచారాలను ఉపయోగించింది. టీఎస్ గేమింగ్ ఎయండి యాక్ట్-2017 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిషేధించబడింది.కేసు వివరాలు..13-06-2025న, టెలిగ్రామ్ ఛానెల్‌లలో "గ్యారంటీడ్ టి ఓ ఎస్ ఎస్ ఎఫ్ ఐ ఎఫ్ అంచనాల ద్వారా మోసపోయిన మియాపూర్ నివాసి అయిన ఫిర్యాదుదారుడు. ఫిర్యాదుదారుడు మరియు అతని స్నేహితుడు వరుసగా ?50 లక్షలు?60 లక్షలు కోల్పోయారు.దర్యాప్తు బహుళ నగరాల్లో నిందితులను పట్టుకోవడానికి సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నుండి నాలుగు ప్రత్యేక బృందాలను నియమించారు.అరెస్టులు..మొత్తం అరెస్టులు: 2025 జూన్ 24న అరెస్టు చేయబడిన 4 మంది.బి.సాయి శ్రీ, డిసిపి ఎస్బి, ఫ్యాక్ సైబర్ క్రైమ్స్ఎస్.ˇవీందర్, ఎసిపి ఇఓడబ్ల్యూ, సైబర్ నేరాలను చూసుకుంటున్నారు. విజయవంతంగా సిహెచ్. ద్వారా దర్యాప్తు చేయబడింది. శంకరయ్య, ఇన్‌స్పెక్టర్ ఎస్ఐలు యాదగిరిరావు, సందీప్ రాజ్, జై ప్రకాష్ గౌడ్, స్నేహ, క్రాంతి కిరణ్ సిబ్బంది అధికారులు ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలలో ఎక్కడ రాజీపడొద్దు

### - కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి నిర్మాణపుణంలో నాణ్యత ప్రమాణాలు విషయంలో ఎక్కడ రాజీ పడోద్దని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ లోరూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈస్ట్ సాయి నగర్ లోని రోడ్డు నెంబర్ 2 లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, విద్య సాగర్, కొండలరావు, అరవింద్ జగిర్దార్, సాయి, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలల విస్తరణ పనులు



- వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం
- పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జూన్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను,ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎస్ ఎన్ డి పి విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ ఎస్ఎన్డిపిఫేస్ 2లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా తార నగర్ కాలనీ లో గల సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు నాల విస్తరణ పనులు ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు, ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది ,నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని, ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు,ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని, యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని, అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారులపై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని,నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్‌ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడలని వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగినది. నాలల విస్తరణపై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి అధికారులు డిఈ ధీరజ్, ఏఈ నిఖిల్ యుగేందర్,పవన్ నాయకులు, కార్యకర్తలు తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి
- వెలిజర్ల రైతు వేదిక వద్ద సీఎం, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం






**నందిగామ, జూన్ 24(ప్రజాజ్యోతి):** రైతు సంబరాల్లో భాగంగా వెలి జర్ల రైతు వేదిక మీద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుందన్నారు. రైతు భరోసాతో రైతుల్లో ఆనందం వ్యక్తం మవుతుందనీ పేర్కొన్నారు, రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్య మవుతోందని అన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశారు అని శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఇప్పటి వరకు మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పద కొండు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశారు అని తెలిపారు. తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంది అని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేన్నట్లుగా కేవలం 9 రోజుల్లోనే.. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం రైతులకు అందించింది అని చెప్పారు. రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు ఇవ్వడం జరిగింది. కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది అని అన్నారు వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. రైతు భరోసా వేయడం మొదలు పెట్టి కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేయడం జరిగింది. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారని అన్నారు. ఈ నెల 16న మొదలు పెట్టి 24 తారుఖున పూర్తి చేయడం జరుగుతోంది అని అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గం లో 23 733 మంది కి 179 కోట్ల 23 లక్ష లు ఋణమపి అయ్యింది అని తెలిపారు. అలాగే రైతు భీమా 254 మంది దరఖాస్తు చేసుకోగా 226 మందికి 11 కోట్ల 30 లక్షలు లబ్ధి పొందారు అని తెలిపారు 28 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. షాద్ నగర్ నియోజక వర్గం లో 78 కోట్ల 42 లక్షల 22 వేల 1931 రూపాయలు 69 వేల 687 మంది రైతులకు రైతు భరోసా వచ్చింది. అని వ్యవసాయ సహాయ సంచాలకులు నిషంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నిషంత్ కుమార్, ఉద్యవన శాఖ అధికారి హిమ బిందు, వ్యవసాయ విస్తరణ అధికారి గోవర్ధన్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు వాడ్యాల శ్రీనివాస్ రెడ్డి,ఈరమోని రాజు జాంగారి రవి, జాంగారి జంగయ్య, దేవగిరి కృష్ణ,అనిమి చిన్న శివ రాజ్ గౌడ్,మట్ట వెంకటేష్ గౌడ్,ఎర్ర పెంటయ్య, హరి చందర్ నాయక్ ,కావాలి యాదయ్య, దొడ్డి రామదాసు,అన్వర్, దామర్ల పల్లి యాదయ్య, దిర్శనమ్ వెంకటేష్, దాస్య నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్, లింగారెడ్డి గూడ సురేష్ గౌడ్, దేవగిరి రాజు, కొండన్న గూడ కాంగ్రెస్ పార్టీ నేతలు యాదయ్య గౌడ్, వెంకట్ రెడ్డి,నాగి సాయిలు, మహిపాల్ రెడ్డి,మల్లేష్ యాదవ్, రవీందర్ నాయక్,చాకలి కృష్ణ, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, భూపాల్ రెడ్డి,నాగుల పల్లి నేతలు బోరయ్య, స్వామి, యువ నాయకుడు దాసరి శివ, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశం

### - కమిషనర్ ను శాలువాతో సన్మానించిన మున్సిపల్ అధికారులు సిబ్బంది





**చేవెళ్ల జూన్ 24(ప్రజాజ్యోతి) :** చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ గా ఎస్. వెంకటేశం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. చేవెళ్ల కమిషనర్ గా పనిచేసిన పూర్ణ చందర్ బదిలీపై వెళ్లారు. ప్రస్తుత కమిషనర్ కొంపల్లి మున్సిపల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి ప్రమోషన్‌లో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ గా వచ్చారు. నూతన కమిషనర్ ను మున్సిపల్ అధికారులు సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపిన నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 24(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఉపాధ్యక్షులు దొడ్ల నాగేశ్వర్ రెడ్డి కుమార్తె అనూష రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , రాజు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గఫ్ఫార్, అజయ్, ప్రశాంత్ రెడ్డి, సోము, అది రెడ్డి పాల్గొన్నారు.

## హైవే బావర్చి నుండి వర్ద్ అండ్ డిడ్ వరకు గుడిసెలు తొలగింపు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 24 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా మంగళవారం హయత్ నగర్ హైవే బావర్చి నుండి వర్ద్ అండ్ డిడ్ వరకు విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని వేసుకున్న గుడిసెలను హైడ్రా అధికారులు లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసుల బందోబస్తు నడుమ జెసిబి సాయంతో తొలగించడం జరిగింది.

## ఇరాన్‌పై అమెరికా సామ్రాజ్య వాదం యుద్ధం ఆపాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని దిలీకుష్ నగర్ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా సామ్రాజ్య వాదం చేస్తున్న యుద్ధం కి నిరసన గా ఈ రోజు నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు ఆయుధాల అమ్మకం కోసం అమెరికా సామ్రాజ్య వాదం చేస్తున్న వ్యాపారం కోసం దేశల మధ్య యుద్దాలు కోరుకోవడం అమెరికా యెక్క అహంకారం కీ నిదర్శనం అని అన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని యుద్దాల మధ్య శాంతి చర్చలు జరగాలి అని అన్నారు. ఇజ్రాయిల్ పాలస్థిన పై అహంకారపూరిత దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం పాలస్తినాలో పుట్టిన పసి పిల్లవాడు కూడా మాకు విద్రోహులు అనడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఇజ్రాయిల్ కి అమెరికా సామ్రాజ్యవాదం మద్దతు ఇవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ, పర్వీన్, రెహానా, పద్మ, సువర్ణ, విరాజ్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరిట మొక్కలు నాటండి

### - బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి





**చేవెళ్ల జూన్ 24(ప్రజా జ్యోతి) :** అమ్మ పేరిట ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపులో మేరకు తల్లికి వందనం కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మ పేరు మీద భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించిన వాళ్ళం అవుతామన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం, అశోక్, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ప్రవీణరెడ్డి, కృష్ణ మోహన్, గణేష్, మహేశ్వర్, ప్రకాష్, శంకర చారి, జై సింహ రెడ్డి, హన్మంతు, యాదయ్య. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

చొప్పదండి, జూన్ 24 (ప్రజా జ్యోతి):
ఈనెల 25వ తేదీ నుండి ఉత్తరాంచల్ రాష్ట్రం హరిద్వార్ పట్టణంలో జరిగే జాతీయ స్థాయి (జూనియర్స్) టైక్వాండో పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు జట్టుకు చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) విద్యార్థిని ఏ సౌమ్య (పదవ తరగతి) ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు . ఈనెల మొదటి వారంలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొని వ్యక్తిగత 42 కేజీ కేటగిరి విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యిందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ విద్యార్థి సౌమ్యను అభినందించారు. కరాటే సంబంధమైన టైక్వాండో పోటీలలో అమ్మాయిలు జాతీయస్థాయిలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని చెప్పారు. ముఖ్యంగా అమ్మాయిలు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని అందుకు తమ పాఠశాల లోని అమ్మాయిలను నిరంతరంప్రోత్సహిస్తున్నామని తెలిపారు.



# బి ఆర్ స్ సీనియర్ నాయకున్ని పరామర్శ

కోనరావుపేట:జూన్.24(ప్రజాజ్యోతి)

మండలంలోని పల్లిమక్త గ్రామంలో బి ఆర్ స్ సీనియర్ నాయకులు జిన్నా శ్రీకాంత్ ఇటీవలే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో మోకాలికి సర్జరీ చేయగా



ఈరోజు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య బి ఆర్ స్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య పరామర్శించారు అతని వెంట రాఘవరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్ రావు మాజీ ఉపసర్పంచ్ జిన్నా అనిల్ మాజీ ఎంపీటీసీ మల్లేశం బాస శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# మాదకద్రవ్యాల అవగాహనపై వ్యాసరచన పోటీలు

చొప్పదండి, జూన్ 24(ప్రజా జ్యోతి):
ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల సందర్భంగా చొప్పదండిలోని గీతా విద్యాలయంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్



రెడ్డి బహుమతులు అందజేశారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలవాట్లకు బానిసలు కాకుండా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ అరవింద్, కానిస్టేబుల్ సృజన్ కుమార్, హెూమ్ గార్డ్ దేవయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కి దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

జమ్మికుంట, జూన్24( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట పట్టణంలోని కేజీబీవీ లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ (మహిళ) పోస్టుకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరికీ జులై26న ఇంటర్వ్యూలు ఉంటాయని



మండల విద్యాధికారి హేమలత తెలిపారు.అప్లై చేసిన అభ్యర్థులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్, ఎంపీడీవో ఎంఈఓ గార్లచే ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

# సివిల్స్ లాంగ్ టర్మ్ శిక్షణకు జూలై 8లోగా దరఖాస్తులు సమర్పించాలి

## జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్ -24:
సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్-2026 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్షా కొరకు ఉచిత శిక్షణకు జూలై 8 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఈబీసీ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం జులై 8 లోపు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోచింగ్ తరగతులు 2025 జూలై 25 నుండి 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగుతాయని, మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జులై 12న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడతారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 8 లోగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 నందు దరఖాస్తును సమర్పించాలని సూచించారు.ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు ఐదు వేలు, బుక్ ఫండ్ నిమిత్తం ఐదు వేల రూపాయలను ఒక్కసారి ఇవ్వబడతాయని, గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉంటుందని, అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 0878-2268686 టెలీ ఫోన్ నెంబర్ కు కార్యాలయ వేళల్లో ఫోన్ చేయాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్

సుల్తానాబాద్ జూన్ 24 (ప్రజా జ్యోతి)

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకు ఇచ్చిన హామీలు



కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ అన్నారు పంట సాగు చేసే భూములకు రైతు భరోసా నిధులు జమ కావడంతో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద. బాణసంచా పేలుస్తూ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా చిలక సతీష్ మాట్లాడుతూ ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందిస్తూ ఇచ్చిన మాట ప్రకారం నగదు బదిలీ చేయడం దేశ చరిత్రలోనే అరుదైన రికార్డు అని అన్నారు. ఎకరం మొదలుకొని 15 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతు సంక్షేమం కొరకు పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లను అందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు పన్నాల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రావు, మున్సిపల్ మాజీ వైఫ్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, మండల రమేష్,పోచమల్లు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్, టికె ప్రభాకర్ అమ్మిరి శెట్టి రాజలింగం కోడి కనకయ్య గోస్కుల సదయ్య మకల పోశం , తదితరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ చూపునిచ్చిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు..!

## విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి కుటుంబం

## అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), జూన్ 24:

అనారోగ్యంతో అకాల మరణం చెందిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు చికుముల గట్టయ్య(45).. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న కొడుకు, ఇద్దరు బిడ్డలు .. తన తండ్రి చూపు సజీవంగా ఉండాలని నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని నర్రశాలపల్లికి చెందిన చిలుముల గట్టయ్య ఎన్టీపీసీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న గట్టయ్యను, చికిత్స కోసం హుటాహుటిన గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్వంతమయ్యారు. గట్టయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ తోపాటు సదాశయ ఫౌండేషన్



ప్రతినిధుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ ఇంచార్జి ఈదునూరి రవి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన మృతుని భార్య లక్ష్మీ, కొడుకు నరసింహ రాజు, కూతురు, కోడలు సౌమ్య - అనిల్ కుమార్, కూతురు ఇందు ముందుకు వచ్చారు. ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో గట్టయ్య నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. గట్టయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) , జూన్ -24
బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూన్ 29 వరకు జరిగే బోనాల ఉత్సవాలలో బీసీ





చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన విక్రయాలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఆసక్తిగల వారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం పక్కన స్టాల్ సందర్శించాలని, ఇందులో మట్టి పాత్రలు, నీరా స్టాల్, వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్ గద్వాల్, నారాయణ పేట్), పూసలు , తదితర సామాగ్రి అందుబాటులో పెట్టడం జరుగుతుందని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# చిత్రపటాలకు పాలాభిషేకం

చొప్పదండి జూన్ 24 (ప్రజా జ్యోతి):
పిసిసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న రైతు సంబరాలలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజుగా చేయాలన్నదే ఆశయమన్నారు.గొప్ప సంకల్పంతో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదన్నారు. వ్యవసాయం దండగ అన్న చోటనే వారికి బోనస్ అందిస్తూ భరోసా కల్పిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లోకార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 24
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల



అంబేద్కర్ విగ్రహం సమీపంలో రైతు భరోసా వ కార్యక్రమాన్ని మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు బాణాసంచ పేల్చూస్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపీటీసీలు రావి కంటి సదానందం మొగిలి సదానందం పోచల సదానందం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లంల దేవేందర్ బంగారు రమేష్ రానవేన శ్రీనివాస్ క్రాంతి ఆరే లిరమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి

కరీంనగర్ టౌన్,జూన్ 24,ప్రజాజ్యోతి:
యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కరీంనగర్ రూరల్ సిఐ



ఏ.ఆనిరంజన్ రెడ్డి అన్నారు.మంగళవారం తీగలగుట్టపల్లి విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 2లో శ్రీ చైతన్య హై స్కూల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా వ్యతిరేక కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల అలవాటు వల్ల జరిగే అనర్థాలపై అవగాహన చేశారు,కరీంనగర్ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టేందుకు కృషి చేస్తూ విద్యాసంస్థలు,గ్రామాల్లో నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి,పోలీస్ సిబ్బంది,శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత

చొప్పదండి, జూన్ 24(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన బాపురెడ్డి, ప్రభాకర్ తమ సెల్ ఫోన్ లను ఇటీవల పోగొట్టుకున్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వారికి ఎస్ఐ నరేష్ రెడ్డి, ఏఎస్ఐ సమ్మయ్యలు మంగళవారం సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా టెక్ టీం మహిళా కానిస్టేబుల్ శ్రీజను అభినందించారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలని, పోర్టల్ ద్వారా గుర్తించి అప్పగిస్తామని తెలిపారు.





## ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎం పోస్టులను కేటాయించాలి

### టియస్ యుటియఫ్ డిమాండ్

బోనకల్,జూన్ 23,(ప్రజాజ్యోతి):

టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపియన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు కేటాయించాలని, బదిలీలు ,ప్రమోషన్లను చేపట్టాలని పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ తరగతులు ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేక ఇంగ్లీష్ పోస్టు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు,మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు కోశాధికారి జల్లా. కోటయ్య మండల కార్యదర్శులుకె. సురేష్ ,పినరసింహారావు , ఎం నారాయణకె.నిర్మల నరేంద్ర సింహ, యన్ వెంకటేశ్వర్లు, కేశవరావు హరికృష్ణ , రామారావు, వి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతులకు 'రైతు భరోసా' నిధులు

### 9 ఎకరాల వరకు సహాయం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



తెలంగాణ వ్యవసాయం శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హయాంలో పెట్టుబడి సాయం తెలంగాణ రైతన్నల సంబురాలు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పంట పెట్టుబడి సాయం పథకంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకృషి మరువలేనిది ఒక రైతు బిడ్డగా తుమ్మల నాగేశ్వరరావు రైతు బాగుంటే నే దేశం బాగుంటుంది అనే ధృడ సంకల్పం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో 9 ఎకరాల లోపు ఉన్న రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమచేపించారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా డీసీసీ కార్యాలయంలో ఉమ్మడి కమ్మ జిల్లా మంత్రులకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకలపాటి శేషగిరి పాల్గొని మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేశారు.

## మందపాటి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ దయానంద్.

సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గౌరీ గూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి వారి మాతృమూర్తి కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. మంగళవారం రాష్ట్ర



కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,ఆంగోతు రామారావు, షరీఫ్,రఫీ, గఫార్,చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పలు గ్రామాల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

టేకులపల్లి,జూన్23,ప్రజాజ్యోతి :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోయగూడెం,శాంతి నగర్,ముత్యంపాడు, టేకులపల్లి,



లచ్చతండ, బి. కాలనీ తండ గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 04 మీటర్ల పట్టుకున్నట్లు తెలిపారు. 4 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకొని,2 ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు. ఈ దాడులు లో సిబ్బంది హబీబ్,సుమంత్, గురవయ్య, శ్రావణి తదితరులు పాలొగొన్నారు.

## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి.

### తన మార్కెట్ ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్. సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు..ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం.

సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి)

ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ



ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఈరోజు పాత సెంటర్ వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, సిపిఐ, సిపిఎం సత్తుపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో ట్రంపు దిష్టిబొమ్మ దగ్నం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత, ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అణు బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు. దీని అర్థం అణు బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యు.ఎన్.ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, అఖిల భారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ నాయకులు నడుకుదురు భాస్కర్, బొజ్జ విశ్వనాథం,వెంకటేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కుంట కృష్ణ, బాబు, ప్రకాష్ రావు సిపిఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీను, టౌన్ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి చేయాలి... ఎ.సి.పి రఘు.

సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి).

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని డ్రగ్స్ ను నిర్మూలన చేయాలని కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు అన్నారు. యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరైనారు. వారం రోజులపాటు జరిగే ఇలాంటి డ్రగ్స్ అవగాహన తొలుత జూనియర్ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల స్థాయి నుంచి కాలేజీ స్థాయి వరకు విద్యార్థులు డ్రగ్స్ అలవాటు పడి వారి జీవితాలను 20 సంవత్సరాలు లోపే నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ సేవించడం వలన దానికి బానిసై, దాని నుంచి బయటకు రాలేక జీవితాన్ని కోల్పోతున్నారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏమేమి చేస్తున్నారు కనిపెడుతూ ఉండాలని, వారు పిల్లలకు చెప్పలేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తే కౌన్సిలింగ్ ఇస్తామని, ఎక్కడైనా డ్రగ్స్ అమ్మినా, సేవిస్తున్నట్టు సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజే యాలని లేదా 100 ఫోన్ చేసి తెలియజేయాలని అన్నారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని, డ్రగ్స్



అరికడితే ఎంత మంది విద్యార్థులు జీవితాలు మెరుగుపడతాయని దీనికోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుంటే గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా తరిమి వేయవచ్చని అన్నారు. విద్యార్థులు మీకు ఎవరైనా డ్రగ్స్ లాంటి పదార్థాలు అలవాటు చేయాలని చూస్తే వాటికి దూరంగా ఉండి విషయాన్ని పోలీసులకి అందించండి అని తెలిపినారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఎస్ఐ రఘు,కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతులకు మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిట్ లెస్...!

### -బడి, కళాశాలల బస్సులకు నిర్వహించని ఫిట్ నెస్ పరీక్షలు?

### -కాలం చెల్లిన బస్సులతో నెట్టుకొస్తున్న వైనం!

ఇల్లందు, జూన్ 24, ప్రజాజ్యోతి:

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాలల యాజమాన్యాలు బస్సుల ఫిట్ నెస్ పరీక్షలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు ఫిట్ నెస్ పరీక్షలు కనీసం ఇప్పటి వరకు నిర్వహించకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీంతో చాలా బస్సులు ఫిట్ నెస్ లేకుండానే రోడ్లెక్కుతున్నాయి. వాస్తవానికి మే చివరి నుంచి జూన్ మొదటి వారం లోపే బస్సుల ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయినా కానీ విద్యాసంస్థల యజమానులు ఫిట్ నెస్ చేయించాలని కనీసం పట్టించుకోవడం లేదు. ఫిట్ నెస్ ఉంటేనే ఆ బస్సు రోడ్డు ఎక్కాల్సి ఉ ంటుంది. అందుకోసం ఏటా మే 15 నుండి జూన్ 12వ తేదీ వరకు రవాణా అధికారుల వద్ద ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు బస్సుల వాహన సామర్థ్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉన్నా ఇంత వరకు పలు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు ఫిట్ నెస్ పరీక్షలు చేయించలేదని సమాచారం. బడి బస్సులో డొల్లతనం కనిపిస్తుందని తెలుస్తుంది. పలు విద్యాసంస్థల యాజమాన్యాలు తమ వాహనాలకు వాహన సామర్థ్య పరీక్షలు చేయించుకునే రోడ్డెక్కిస్తేస్తున్నాయి. విధిగా



ఫిట్ నెస్ పరీక్షలు చేయించాల్సి ఉన్న పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఫిట్ నెస్ లేని బస్సులతో కొన్ని ఏళ్ల నుంచి ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కాలం వెల్లదిస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. విద్యార్థులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తూ వారి బంగారు జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అడిగేవారేవ్వరూ లేరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహారించడం జరుగుతుందని సమాచారం. ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోకుండా బస్సులు రోడ్లపైకి వస్తే అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు పక్కాగా..**

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ స్కూల్ బస్సును తప్పనిసరిగా ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాలి. స్కూల్ బస్సు తప్పనిసరిగా ఎల్లో కలర్ తో పాటు నాలుగు వైపులా పాఠశాల, కళాశాల పేరు ఖచ్చితంగా రాయించాలి. డ్రైవర్ కు ఐదేళ్ల సీనియర్ తో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా కలిగి ఉండాలి. డ్రైవర్ వివరాలను జిల్లా రవాణాశాఖ అధికారులకు తెలియజేయాలి. డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి. బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదు. అయినా కానీ ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా విద్యార్థులను తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా రవాణాశాఖ అధికారులు స్పందించి ఇల్లందులో ఫిట్ నెస్ లేకుండా రోడ్లపైకి ప్రైవేటు పాఠశాలల బస్సులు రావడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు అన్ ఫిట్ వాహనాలను గుర్తించి సీజ్ చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత మోదీ

లక్ష్మీదేవి పల్లి జూన్ 24 ప్రజాజ్యోతి :

శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ లోని మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం తుదిదాకా పోరాడిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడన్నారు. శ్యాంకర ముఖర్జీ బలి దివాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసిన నాయకులను అభినందించారు అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్. పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్ రావు. రెడ్డెం నవీన్. కవిత. పారిపత్తి వెంకన్న. ధనలక్ష్మి. అరుణ. కళావతి. శ్రీలత పాల్గొన్నారు.



## టాలెంట్ స్కూలు విద్యార్థికి ఒంగోలులో ట్రిబుల్ ఐటీ సీటు... షేక్ పర్వీన్.

సత్తుపల్లి జూన్24(ప్రజా జ్యోతి).

మంగళవారం వెలువడిన ఆంధ్రప్రదేశ్ ట్రిబుల్ ఐటీ ఫలితాలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి షేక్



పర్వీన్ అప్లికేషన్ నెంబర్ ఆర్,జి, యు 25037065 ఒంగోలు ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీట్ సాధించడం జరిగిందని, టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ మా విద్యార్థి షేక్ పర్వీన్ నర్సరీ నుంచి 10వ తరగతి వరకు టాలెంట్ స్కూల్లో చదివి 2025,10వ తరగతి ఫలితాల్లో 572 మార్కులు సాధించి, ఈరోజు వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాలలో ఒంగోలు కళాశాలలో సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె ఇంకా ఉన్నత చదువులు చదివి, మంచి స్థితిలో ఉండాలని, తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్

**పులి అరుణ, స్కూల్ ఇన్చార్జి శంకర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.**

## టీజేఎస్ లో చేరిన ఉద్యమ నాయకులు

నేలకొండపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి :

తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ సమక్షంలో ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ జేసీ నాయకులు పార్టీలో చేరారు. ఖమ్మం జిల్లా ఉద్యమ జేసీ అధ్యక్షుడు



మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు మంగళవారం హైద్రాబాద్ లో టీజేఎస్ కార్యాలయంలో కోదండరామ్ సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....జిల్లాలో పార్టీ ని తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జిల్లా లో పార్టీ ని మరింత పటిష్టంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ. నాయకులు బాబు, నాగేశ్వరరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ఒక దైవ కార్యంగా భావించాలి

### మార్కెట్ యార్డ్ లో మొక్కలు నాటే కార్యక్రమం

టేకులపల్లి,జూన్ 23, ప్రజాజ్యోతి:

టేకులపల్లి మార్కెట్ యార్డ్ లో హరిత హారంలో భాగంగా ఇల్లందు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు మంగళవారం మొక్కలు నాటి కార్యక్రమాని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనాడు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణ మార్పులకు లోనవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరితహారం అనే కార్యక్రమాన్ని





తీసుకొని మొక్కలు నాటడం నిజంగా చాలా గొప్ప విషయమని అన్నారు. పర్యావరణంలో మార్పు కోసం మార్కెట్ యార్డ్ సమీపంలో మొక్కలు నాటి వ్యవసాయ మార్కెట్ కమిటీ తమ వంతు కృషి చేస్తున్నది అని అన్నారు. ఇది ఒక ప్రభుత్వ,అధికారుల కార్యక్రమం మాత్రమేకాదని ప్రతి పౌరుడు ఒక దైవ కార్యంగా చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా మొక్కలు నాటాలని వృక్షో రక్షతి రక్షితః అంటారు వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్వైజర్ ఎన్. శ్రీనివాసరావు, సెక్యూరిటీ గార్డ్ జి. రంజిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, మండలా నాయకులు ఇది గణేష్, సిహెచ్. లక్ష్మయ్య, వి. రమేష్, ఏ. కార్తీక్, ఎస్. మోహన్ రావు, హరికృష్ణ, వై. మధు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఏసి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లు తెలిపారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించామని అన్నారు. ఈ కాలాన్ని గో÷–డలెన్ పీరియడ్ గా పీఏసీ అభినందనలు తెలిపిందని చెప్పారు. పంట నష్ట పరిహారాన్ని గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని.. కానీ ప్రజా పాలనలో రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని భట్టి తెలిపారు. పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అడిగి తెలుసుకున్నారు. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు.జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు.పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉ ఒటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉ త్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు.

# బస్సు కోసం బాల్యం ఎదురుచూస్తోంది!

రాయపోల్ జూన్ 24 ప్రజా జ్యోతి తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ యుగంలో, అనేక గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు మాత్రం ఇంకా పాఠశాల దారి కోసం ఎదురుచూస్తున్నారు. నడకే ఓ మార్గంగా మిగిలిపోయిన పిల్లల బతుకుల్లో చదువు ఓ లక్ష్యం అయితే, దానికి వెళ్లే మార్గం మాత్రం బస్సు రూపంలో కనిపించట్లేదు. వాస్తవంగా చూస్తే, పాఠశాలలు ఉన్నా వాటికి చేరే రవాణా లేకపోవడం వల్ల పిల్లలలో చదువు పట్ల ఆసక్తి మందగిస్తోంది. దీన్ని చిన్న సమస్యగా చూడకూడదు. ఇది అనేక పేద కుటుంబాల కలలకు బ్రేక్ వేసే విధంగా మారుతోంది.

ప్రతి రోజు తెల్లవారకముందే, ఎంతోమంది పిల్లలు కిలోమీటర్ల దూరం నడిచి ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లుతున్నారు. వర్షాకాలంలో తడిసిపోతున్నారు. ఎండలో అలసిపోతున్నారు. తమ వయసుకు మించిన శ్రమతో ఓడిపోకే చదువు కోసం పోరాడుతున్నారు. ఒక్కొక్క గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉ ండకపోవడం, ఉన్న అది 4 నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల, బాలబాలికలు ఈ ప్రయాణాన్ని తప్పనిసరిగా ఒప్పుకుంటున్నారు. వీళ్ల వేదనను ఆసక్తిగా చూసిన ప్రతి ఒక్కరికీ ఇది మనసుని తాకే అంశమే. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, ఈ చిన్న చిన్న అవసరాలు మరవబడతున్నాయి. పాఠశాలల స్థాయి పెంచటం, బోధనా ప్రమాణాలు మెరుగుపరచటం కన్నా ముందు ు పిల్లలు తరగతి గదిలోకి అడుగుపెట్టేందుకు కావాల్సిన రవాణా సదుపాయం ఉండాలి. ఒక బస్సు లేకపోవడం వల్ల చదువు మానేసిన ఎన్నో కుటుంబాలు ఉన్నాయని గ్రామీణ ఉపాధ్యాయులే చెబుతున్నారు. పిల్లల కడుపు ఆకలిని తట్టుకుంటుంది కానీ, పాదాల బాధను తట్టుకోలేకపోయే వయస్సులో ఈ చిన్నారులు మానసికంగా ఎంతగా ఒత్తిడికి గురవుతున్నారో మనం ఊహించుకోవచ్చు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల స్థాయి, ఉపాధ్యాయుల నిబద్ధత గతకొంతకాలంగా అభినందనీయంగా మారింది. రాష్ట్రంలోని అనేక మండలాల్లో, గ్రామాల్లోని ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లోని ప్రవేశాల సంఖ్య



పెంచేందుకు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తూ పాటుపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు వంటి అనేక ప్రయోజనాల గురించి గ్రామస్థులకు అవగాహన కలిగిస్తూ, "ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళాల్సిన అవసరం లేదు, మా పాఠశాలనే సరైన దిక్కు" అనే విధంగా తల్లిదండ్రులను బలంగా ఒప్పిస్తున్నారు. ఈ విషయంలో విద్యా శాఖ ఉపాధ్యాయులు తమ బాధ్యతను ఎంతో గౌరవంగా తీసుకుంటున్నారు. ఒక పేద కుటుంబం నుంచి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకి మళ్లించడం కొంతమందికి గౌరవంగా మారింది. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజలలో తిరిగి విశ్వాసం కలిగించేందుకు తీసుకున్న సానుకూల దశగా మారింది. అయితే ఇదే సమయంలో, రవాణా సౌకర్యాల లేమి వల్ల ఈ గొప్ప ప్రయత్నాలు పాక్షికంగా నిరర్థకమవుతున్నాయి. చాలా కుటుంబాలు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ముందు అంగీకరించినా, బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మళ్లీ పాఠశాలకు పంపడం ఆపేస్తున్నారు. పాఠశాలకు తీసుకెళ్లే మార్గం లేకపోవడంతో, శ్రమభరిత నడకల బాటలో తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ఆందోళన చెందుతున్నారు. చివరికి చదువు మానేయడం లేదా తిరిగి ప్రైవేట్ పాఠశాలల వైపు మళ్లడం జరుగుతోంది. ఇది ఉపాధ్యాయుల కృషికి గండికొట్టే అంశమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో తిరిగి కలిగిన నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తోంది. ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా ప్రమాణాల అభివృద్ధి, ఉపాధ్యాయుల సేవాభావం అన్నీ స్థిరంగా నిలవాలంటే, పిల్లలకు పాఠశాలకు చేరే మార్గాన్ని తేలికపర్చడం అత్యవసరం. రవాణా లేకపోతే చదువుకు చెక్ పడుతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని నిగ్రహించకుండా చేసే మరో అడ్డంకి. ఇలాంటి సందర్భాల్లో ఒక అంతర్జాతీయ ఉదాహరణ మనందరినీ ఆలోచింపజేస్తుంది. జపాన్‌లో కేయూషూ ద్వీపంలోని కమీషిరాతా ప్రాంతానికి చెందిన ఓ బాలిక తరగతులకు వెళ్లే మార్గం లేకపోవడంతో, అక్కడి రైల్వే శాఖ ఆమె కోసం ప్రత్యేకంగా ఓ ట్రైన్ నడిపింది. రోజూ ఆ బాలిక స్కూల్‌కి వెళ్లే సమయానికి మాత్రమే ఆ రైలు ఆ ప్రాంతం గుండా వెళ్లేది. ఆమె చదువు పూర్తయ్యే వరకూ ఆ సేవను కొనసాగించారు. ఈ ఘటన ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది - ఎందుకంటే అది కేవలం ఒక విద్యార్థిని కోసం ఒక దేశం వేసిన దారిగా నిలిచింది. మనకు ఇది కేవలం కథలా అనిపించవచ్చు కానీ ఆ దేశం విద్యను ఎంతగానో విలువైనదిగా భావిస్తుందనే దానికి ఇది ప్రతీక.

తెలంగాణాలో విద్యార్థుల రవాణా సమస్యను చూస్తే, గణాంకాలు కూడా స్పష్టంగా ఈ సమస్యను తెలియజేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18%–%22% గ్రామాల్లో తగిన బస్సు సదుపాయం లేదు. గ్రామీణ పాఠశాలల పరిధిలోని పిల్లలలో ప్రతి నాలుగో విద్యార్థి పాఠశాలకు 3 కిలోమీటర్లకు పైగా నడవాల్సిన అవసరం ఎదుర్కొంటున్నారు. యునిసెఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం, రవాణా సౌలభ్యం లేకపోవడమే పాఠశాల మానేసే ప్రధాన కారణాల్లో ఒకటి. ప్రతిరోజూ భారతదేశంలో సుమారు 1.2 కోట్ల విద్యార్థులు 2 కిలోమీటర్లకు పైగా నడవడం అనివార్యమవుతోంది. ఇదే సమయంలో, పలు పేద కుటుంబాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారు. కానీ అక్కడికి వెళ్లేందుకు ప్రతి నెల వేల రూపాయల రవాణా ఖర్చు భారంగా మారుతుంద. ఇది వారి ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేస్తోంది. విద్య కోసం కట్టే డబ్బు ఒక్క ఫీజుతో ముగియదు. ప్రయాణ ఖర్చుతో పాటు, మానసిక ఒత్తిడి, భౌ తిక శ్రమ అన్నీ కలిపి చిన్నారి భవిష్యత్తుపై భారంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వ విధానాలకు, ఈ చిన్న చిన్న మద్దతులు ఒక బస్సు రూపంలో ఎంతో విలువైనవి. ఇది ప్రభుత్వం చేసే పెద్ద ఖర్చు కాదు, కానీ వేల విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపగల సామర్థ్యం కలది. ఒక పాఠశాలకు కనీసం ఒక ప్రత్యేక విద్యార్థి బస్సు ఏర్పాటు చేయడం ద్వారా, చదువు పరంగా నిబద్ధతను చాటినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా వంటి సంస్థల ద్వారా గ్రామీణ విద్య బస్సులను నడిపే ప్రణాళిక రూపొందించటం %-% ఈ కాలంలో అత్యవసరం.

చదువుకు దారి ఉంటేనే ఆ పిల్లలకు భవిష్యత్తు ఉంటుంది. చదువే మార్గం అనుకుంటున్న పిల్లలకు ఆ మార్గం లేదు అంటే అది మనం చూసే సమాజం ప్రశ్నించబడాల్సిన విషయం. అయితే ఈ వ్యాసం ప్రభుత్వాన్ని విమర్శించేందుకు కాదు. ఇది ఓ చిన్నారి మొరను వినిపించేందుకు చేసే వినతిగా నిలుస్తుంది.

పుస్తకాల్లో వెలిగే కలలు తరగతి గదిలో చేరాలంటే, మొదటగా వీధి దాటి ప్రయాణించాలి. ఆ ప్రయాణానికి మార్గం, దారి, ఆ మార్గానికి బస్సు అవసరం. ఈ రోజు మనం చూస్తున్న ఆశలు రేపటి తెలంగాణ విజయ గాథలు కావాలంటే, చదువుకే మొదట ప్రాధాన్యత ఇవ్వాలి. చదువు కోసం బస్సు రావడం హక్కు కాదు, అవసరం. మరెందుకు ఆలస్యం? పిల్లల కలలకు బస్సు కావాలి.



వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం

# ప్రశ్నించే గొంతులపై మీ ప్రతాపమా..!!

### జర్నలిస్టుల జోలికి పోయిన వాళ్ళు ఎవరు బాగుపడినట్లు చరిత్రలో లేదు

### ఇచ్చిన ఇండ్లు లాక్కోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనా..!

### పాలన రెండేళ్లయిన లక్ష ఇండ్లు ఎక్కడ ..?

### జర్నలిస్ట్ దీక్షలకు సంపూర్ణ మద్దతు: మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ జూన్ 24 ( ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి ): జర్నలిస్టుల జోలికి పోయిన వాళ్ళు ఎవరు బాగుపడినట్లు చరిత్రలో లేదని వాళ్ళు కన్నెర్ర చేస్తే మట్టికొట్టుకు పోతారని, ప్రశ్నించే



గొంతుకలపై మీ ప్రతాపమా, మీరు ఇవ్వకపోగా గతంలో ఇచ్చిన ఇండ్లు లాక్కోవడమే మీ కాంగ్రెస్ ప్రభుత్వం పనా అని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. మంగళ వారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన రిలే దీక్షకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంపూర్ణ మద్దతు పలికారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన రెండో రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఇక్కడ దీక్షలు చేపట్టిన జర్నలిస్టులు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు చేస్తున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఇప్పటికే గూడు లేక పేదరికంలో మగ్గుతున్న అనేకమంది జర్నలిస్టులలో నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడిన విషయం ఆయన గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 150 మంది జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేశామన్నారు. కొన్ని పొరపాట్ల వల్ల కొందరు చెప్పుడు మాటల వల్ల అర్హులైన కొంతమంది జర్నలిస్టులకు ఇల్లు రాని మాట వాస్తవమేనని అన్నారు. ఎక్కడైనా జాబితా తయారు చేసేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం మందికి ఇండ్లు ఇచ్చామని మిగిలినవి 20 శాతం మందికి ఇచ్చే ప్రక్రియలో ఉండగా తమ ప్రభుత్వం అధికారం కోల్పోయింది అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం విలేకరులను ఆదుకోవాల్సింది పోయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను బలవంతంగా తాళాలు వేసి నోటీసులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇదివరకే పట్టాలు ఇచ్చి కేటాయించిన ఇండ్లను లాక్కొనే అధికారం ఎవరికి లేదని , దీనిపై న్యాయపోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎస్పీనీ కలిసి సంబంధిత శాఖ అధికారులపై ఫిర్యాదు చేయాలన్నారు. దీక్షల సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులకు మద్దతు పలికారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉ ద్యమం నుండి కీలకంగా వ్యవహరిస్తున్న పాత్రికేయులకు నేటికీని ఇండ్లు రాకపోవడం దురదృష్ట కరమన్నారు. పెట్టుబడిదారుల పనులు రోడ్డు మీదకు రాకుండాగానే జరిగిపోతాయి అన్నారు. అదే నిరుపేదల విషయానికొస్తే రోడ్డపైకి వచ్చి ధర్నాలు దీక్షలు చేయాల్సిన పరిస్థితి ప్రజా ప్రభుత్వం లో నెలకొందన్నారు. రిటైర్డ్ సెంట్రల్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేసి వెంకటేశ్వర్లు జర్నలిస్టుల దీక్షలకు మద్దతు పలికారు. టి ఎంఆర్పిఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్వీఎస్ గుట్ట సర్వేనెంబర్ 25 లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలం మా తాతదే అని సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టుల కోసం అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పిన మాట ప్రకారం దారాదత్తం చేశామని తెలిపారు . అయితే స్థానికులకు బడుగు బలహీన వర్గాలకు కాకుండా నలగొండ, వరంగల్, నిజాంబాద్ ఇతర జిల్లాల వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి స్థానికులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. దారిద్ర రేఖ దిగువన నియమ నిబంధనలు దాటి ఉన్నత వర్గాలకు చెందిన వారికి ఇండ్లు కేటాయించారని మండిపడ్డారు. జర్నలిస్టులు చేస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు వృత్తిపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ మైత్రి యాదయ్య మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న దీక్ష పేద జర్నలిస్టుల ఇండ్ల సాధన కోసమే అని గుర్తు చేశారు. ఈ విషయంలో మీకు న్యాయం జరిగేలా మేము ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు అభివృద్ధి ఫోరం కన్వీనర్ విశ్వనాథ్ బాండేకర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతుగా ఉంటామని. కాంగ్రెస్ ప్రభుత్వంతో మీ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. న్యాయం జరగకపోతే న్యాయస్థానానికి ఆశ్రయిస్తామన్నారు. పాలకుల వైఖరి మారాలన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేత సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, మైత్రి యాదయ్య, ఎమ్మార్పీఎస్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, విశ్వనాథ్ బండేకర్ తదితరులు జర్నలిస్టులకు సంఘీభావని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ రఫీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, మొయిజు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పసుపుల శ్రీనివాస్, జర్నలిస్టులు కటిక రవీందర్, రవీందర్, శామ్యూల్ సుందర్ చారి, బాలు, ఎం ఏ అలీమ్, ఎంవి రమణ , ఆర్ కే న్యూస్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రామ్మోహన్, రామకృష్ణ, వేణుగోపాల్ గౌడ్ , ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజసింహుడు , రంగినేని మన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ముగిసిన యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

## పాస్‌పోర్టు సేవల్లో అరుదైన గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగశాఖ సహాయమంత్రి పవిత్ర ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ పక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్'ను ప్రదానం చేసింది. జూలై 24, 2024న న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి స్వీకరించారు. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెంటా హాజరై గుర్తింపు పత్రాన్ని అందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ధృవీకరణలు పూర్తిగా నిర్ణీత వ్యవధి 15 రోజులలోపు పూర్తయ్యాయి. వాస్తవానికి, తెలంగాణలో పాస్‌పోర్ట్ ధృవీకరణలకు తీసుకున్న సగటు సమయం 7 రోజులకు కూడా తగ్గిందనే ప్రశంసనీయమైన ఘనతను సాధించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967